

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



ఆదివారం 4-01-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 237 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# “శాపనార్థాల”కు నీళ్లురావు...

# “బూతులకు” పొలాలు పారవు!

## “కేసీఆర్”ను తిడితే పుట్టగతులుండవు



- తిడుతుంటే వచ్చే తుప్పిళ్లు నీళ్లు కావు!
- శాపనార్థాలు కాదు సమాధానం చెప్పండి?
- ఎవరి “పదవి” ఎప్పుడు పోతుందో “గ్యారెంటీ లేదు”!
- నీళ్లిచ్చిండు..కరంటు తెచ్చిండు..కడుపు నింపిండు
- నీళ్ళాపిండు..నిలువ చేసిండు..చెరువులు నింపిండు
- అనుమతుల కోసం ప్రయత్నస్తూనే... ప్రాజెక్టులు కట్టిండు

**తెలంగాణా దిశ మార్చిండు... దశ మార్చిండు**

- నీటి గోస తీర్చిండు.. తెలంగాణ నెంబర్ వన్ చేసిండు
- తిండికి గతి లేని తెలంగాణను అన్నపూర్ణను చేసిండు
- పంజాబ్ ను పక్కకు తోసిండు
- బెంగాల్ ను కిందికి తోసిండు

**పదేళ్లలో తెలంగాణ రైతును రాజును చేసిండు**

- శాపనార్థాలతో సమస్యలు పరిష్కారం కావు.









మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## తెలంగాణా దేవుణ్ణి తిట్టి తప్పు చేస్తుండ్రు

**చావు భాష ఎవరు మాట్లాడినా మంచిది కాదు.**

- ప్రజాస్వామ్యంలో ఆహ్వానించదగ్గది కాదు
- పదవులు ఎవరికీ శాశ్వతం కాదు.
- ఆ మాత్రం దానికి మిడిసిపాటు ఎవరికీ తగదు.
- ఉన్నత పదవుల్లో వున్న వారికి అసలే మంచిది కాదు
- తిట్లు కాదు కనీసం తెలివైన సమాధానం వెతకండి.
- జనం చేత శబాష్ అనిపించుకోండి!
- ఎన్నికల ముందు ఆరోపణలు వేరు?
- ఇప్పుడు “కేసీఆర్” ను దూషిస్తే జనం మెచ్చుకోరు

“కేసీఆర్” ను పాలకులు తక్కువ చేసి మాట్లాడినంత మాత్రనా గొప్ప వారు కారు

# మళ్ళీ జన్మెత్తినా “కేసీఆర్” చరిత్ర చేరపలేరు



హైదరాబాద్, నేటిధాత్రి:

మంత్రాలకు చింతకాయలు రాలవు. శాపనార్ధాలకు నీళ్లు రావు. తిట్టుకుంటే వచ్చే తుప్పిళ్లు నీళ్లు కావు. నీళ్లంటే మాటలు కాదు. మాటలు చెప్పినంత సులువుగా నీళ్లు రావు. మాటల మూటలు కట్టుకంటూ పోతే కాలం చాలదు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఎవరూ శాశ్వతంకాదు. ప్రాణాలే శాశ్వతం కానప్పుడు పదవులెంత? ప్రాపకాలెంత? వైభవాలెంత? ఇవి తెలిస్తే ఏ వ్యక్తి మరో వ్యక్తిని దూషించడు. చావులు కోరుకోరు. పాలకులా లేక ప్రత్యర్థులను తిట్టుకుంటూ, శాపనార్థాలు పెట్టుకుంటూ, చావులు కోరుకునే వాళ్లా? ఇవెక్కడి దిక్కుమాలని రాకీయాలు. ప్రజలు ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారు. అది నాయకుల పుణ్యం కాదు. ప్రజల దయాదాక్షిణ్యం. ఏ వ్యక్తికైనా కొపం వుంటే ఒకసారి తిట్టొచ్చు. రెండుసార్లు తిట్టొచ్చు. కాని పదే పదే మాటకు ముందు ఒకసారి, మాటకు వెనకొకసారి, నోరు తెరిస్తే తిట్ల పర్వం తప్ప మరొక పని లేదా? ప్రజలు పని చేయమని పట్టం కట్టారా? లేక కేసిఆర్ ను తిట్టుకుంటూ కాలం గడపమని గెలిపించారా? రెండేళ్లుగా ఒకటే పనా? కేసిఆర్‌ను దూషించడం తప్ప మరో పని లేదా? ఇన్ని తిడుతున్నా, ఇన్ని రకాలుగా మాట్లాడుతున్నా ఎంతో హుందాగా కేసిఆర్ మౌనంగానేవుంటున్నారు. ప్రజలు చక్కటి అవకాశమిచ్చారు. మాకంటే బాగా పనిచేయండి. నేను ఒక దారి చూపాను. తెలంగాణ భవిష్యత్తు మీది అని ఎంతో హుందా కేసిఆర్ సూచించారు. అయినా సరే మేం మేం మారమన్నట్లు సాగుతున్నారు. అటు బూతులు, ఇటు తిట్లతోనే పుణ్యం కాలం గడిపేస్తారా? ఎంత కాలం కేసిఆర్

12 లో

## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం





ఆదివారం 4-01-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 237 రూ॥ 6.00





# అట్టహాసంగా గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు

## మూడురోజుల తెలుగు భాషా పండుగ

## చంద్రబాబు సహా హాజరుకానున్న ప్రముఖులు

## ఆధ్యాత్మిక కోణంలో తెలుగు భాషా ఔన్నత్యం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరూపత్తిపాడు హైవేలో వున్న సత్యశాయి ఆధ్యాత్మిక నగరిలో జనవరి 3న అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 5వ తేదీవరకు మూడురోజుల పాటు ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షుడు డా॥గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభలకు మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌వీర్ గోకుల్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి ప్రముఖులు పాల్గొననుండటంతో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సాహిత్య సౌరభం మరోసారి కాంతులీననుంది. తొలి తెలుగు గజల్ గాయకుడు 125 ప్రపంచ భాషల్లోగా నంచేసి మూడుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానంసంపాదించిన డా॥ గజల్ శ్రీనివాస్ ప్రస్తుత ఆంధ్ర (తెలుగు) సారస్వత పరిషత్‌ను 2017లో స్థాపించారు. దీని నినాదం "ఆంధ్రమేవ జయతే".

### మద్రాసు నుంచి హైదరాబాద్‌కు

తెలుగుభాష, సంస్కృతిని, సాహిత్యాన్ని పరిరక్షించి అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో 1911లో నాటి మద్రాసు రాష్ట్రంలో స్థాపించిన ఆంధ్ర సారస్వత పరిషత్ తర్వాత తన కార్యకలాపాలను హైదరాబాద్‌కు మార్చింది. 1943 మే 26న నిజాం రాష్ట్ర సారస్వత పరిషత్‌గా లోకనంది నారాయణరావు అధ్యక్షతన దీన్ని ప్రారంభించినప్పటికీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన తర్వాత "ఆంధ్రసారస్వత పరిషత్"గా మార్పుచేశారు. దేవులపల్లి రామానుజరావు, సురవరం ప్రతాపరెడ్డి, లోకనంది శంకరనారాయణరావు, బూర్గుల రంగనాథరావు, మాడపాటి హనుమంతరావు, కాళోజీ నారాయణరావు, పి.వి. నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావు, బెజవాడ గోపాలరెడ్డి, మర్రి చెన్నా రెడ్డి, అడవి బాపిరాజు వంటి మహానుభావులు నాటి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో తెలుగుభాషాభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారు. నాటి నైజాం రాష్ట్రంలో ఇదొక రాజకీయ సంస్థగా తన కార్యకలాపాలను నిర్వహించి తెలుగుభాషాభివృద్ధికి కృషిచేసింది. ముఖ్యంగా దేవుపల్లి రామానుజరావు తెలుగుభాషాభివృద్ధి కోసం తన తుదిశ్వాస వరకు ఐదు దశాబ్దాలపాటు అకుంఠిత కృషి చేశారు. నిజాం రాష్ట్ర సారస్వత పరిషత్ తెలంగాణలో అస్తిత్వ చైతన్యాన్ని రగిల్చేందుకు ఎంతగానో దోహదపడింది. పోలీస్ చర్య తర్వాత ఐదవ ఆంధ్రమహాసభ తుఫ్రాన్‌లో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. తెలంగాణ ఆంధ్రులు కలిసిపోయిన తర్వాత, ఆంధ్ర సారస్వత పరిషత్‌గా రూపొంది తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ, బీదర్, గుల్బర్గా, బెంగళూర్, రాయచూరు, సేలం, హొసూర్, కె.జి.కంద్రిగ, బొంబాయి, పూనా, షోలాపూర్, నాందేడ్, డెగ్లూర్ వంటి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు మారిషస్‌లో కూడా తెలుగుభాషా విస్తృతికి ఎంతగానో కృషిచేసింది. ప్రముఖ కవి డా॥ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన ఆంధ్ర సారస్వత పరిషత్ తెలుగుభాషా వికాసానికి ఎంతగానో కృషిచేసింది. "తొలికోడి కనువిచ్చి నిలిచి మైవెంచి జలజల రెక్కలు సడలించి నీల్గి గ్రక్కున గాలార్చి కంఠంబునిచ్చి ముక్కున నీకెలు చక్కొల్పి కడుపు ని క్కించి, కొక్కొరోకుర్రని కూయకమున్న"...తెలుగు సాహిత్యంలోని తెలంగాణ పద గుంభనాన్ని పలికించిన తొలికవి పాల్కురికి సోమనాధుడిని ఉద్దేశించి రాసిన ఈ పద్యం తెలంగాణలో తెలుగు అక్షరాలు వెదజల్లిన ఆంధ్ర సారస్వత పరిషత్‌కు అక్షరాల వర్తిస్తుంది.

### ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్ర సారస్వత పరిషత్ కూడా, ఆంధ్ర సారస్వత పరిషత్, తెలంగాణ (తెలుగు) సారస్వత పరిషత్‌గా విడిపోయింది. ప్రస్తుతం ఆంధ్ర సారస్వత పరిషత్‌కు డా॥ గజల్ శ్రీనివాస్ అధ్యక్షులుగా వుండగా, తెలంగాణ సారస్వత పరిషత్ కేసిరాజు రాంప్రసాద్ నేతృత్వంలో కొనసాగుతోంది. వీరిద్దరూ సాహితీ ఉద్దండుల సహకారంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా తెలుగుభాషావికాసం కోసం కృషిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల్లో తెలుగుభాషా వికాసం కోసం డా॥ గజల్ శ్రీనివాస్ నాయకత్వంలో డా॥ కడిమిళ్ల వరప్రసాద్ సహస్రావధాని, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, ఎస్. రాయప్రోలు భగవాన్, పొన్నపల్లి శ్రీరామారావు, చక్రావధానుల రెడ్డప్ప, ధవేజీ, శ్రీరామ్‌కుమార్ రాజు సభ్యులుగా ఆంధ్ర (తెలుగు) సారస్వత పరిషత్ పునరుద్ధరణ భీమవ రం పట్టణంలో జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్‌ను మాతృసంస్థగా భావిస్తూ తెలుగుభాషలోని అనేక సాహితీ ప్రక్రియలపై అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, పోటీలు, చర్చాగోష్టులు నిర్వహిస్తోంది. బాలబాలికలు, యువతలో తెలుగుభాష పట్ల మమకారాన్ని మరింత పెంచేదిశగా కృషిచేస్తూ అందుకు తగిన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వాలనుంచి ఎటువంటి నిధులు ఆశించకుండా,తెలుగు భాషాభివృద్ధి కోసం కృషిచేస్తూ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే 2022లో ప్రపంచ తెలుగు మహాసభలను భీమవరం పట్టణంలో నిర్వహించింది. దీనికి లభించిన ఆదరణ, స్ఫూర్తితో కొత్త ఉత్సాహంతో 2024లో రాజమహేంద్రవరంలో, శ్రీరాజరాజ నరేంద్రుని సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా మరోసారి ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించగా, రెండులక్షలమంది హాజరై తెలుగుపట్ల తమ మమ కారాన్ని ప్రదర్శించారు. ఇప్పుడు గుంటూరులో మూడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలను అట్టహాసంగా నిర్వహిస్తోంది.

### ప్రపంచ తెలుగు మహాసభల చరిత్ర

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1975లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేతృత్వంలో తొలి ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహించారు. తర్వాత 1981లో కౌలాలంపూర్,1990లో పోర్ట్ లూయిస్, 2012లో తిరుపతి, 2017లో హైదరాబాద్‌ల్లో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఐదవ ప్రపంచ తెలుగు మహాసభలు 2017 డిసెంబర్ 15-19 వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుగా విడివడిన తర్వాత జరిగిన తొలి ప్రపంచ మహాసభలు కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సారస్వత పరిషత్‌లు ఉమ్మడిగా నిర్వహించాయి. 2012లో జరిగిన నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల తర్వాత కొంత విరామానంతరం ఈ సభలను అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఈ సభల నిర్వహణ జరిగింది. 40కి పైగా దేశాలనుంచి ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యా రు. తొలినాళ్లలో తెలుగు భాషా ఉద్యమాలలో ఆంధ్రప్రదేశ్ తెలుగు సారస్వత పరిషత్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకోవడమే కాదు, తెలుగుభాష పరిరక్షణ, వ్యాప్తికోసం సాహిత్యంలోలబ్ధ ప్రతిష్టులు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను, సలహాలను, సూచనలను ఇచ్చారు.






### గుంటూరు ప్రపంచ తెలుగు మహాసభలు

తెలుగుభాష ఔన్నత్యాన్ని ఆధ్యాత్మిక కోణంలో ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలు జనవరి 3న ఉదయం పదిగంటలకు గుంటూరుకు సమీపంలోని సత్యశాయి ఆధ్యాత్మిక నగరిలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య సహస్రగళార్చ నతో ప్రారంభమైన ఈ సభలను సుప్రీంకోర్టు న్యామూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయన్న పాత్రుడు, గుంటూరు మేయర్ రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన వేదిక తోపాటు మరో నాలుగు వేదికలు ఏర్పాటు చేశారు. వీటిల్లో సన్మానాలు, సాహితీ సదస్సులు, కవి సమ్మేళనాలు, తెలుగు చిత్రగీతాల ఆలాపలు జరుగుతాయి. ఇక ఆధ్యాత్మిక వేదికలపై హెూమా లు, కళ్యాణాలు నిర్వహిస్తారు. ఇక పురాతన సాహిత్య గ్రంథాలు, ప్రాచీన తెలుగు నాణేలు, సంప్రదాయ వంటకాలను రామోజీ హస్తకళల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. తొలిరోజు శనివారం సాయంత్రం నిర్వహించే శ్రీ పూర్ణకుంభ పురస్కారాల ప్రధాన సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంబంపాటి హరిబాబు హాజరు కాగా, రెండోరోజు ఆదివారం మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. చివరిరోజు కార్యక్రమాల్లో ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. కాగా ప్రపంచసభల మహా ప్రాంగణానికి డా॥ఘంటసాల, డా॥ ఎస్.పి. బాలు వేదికగా నామకరణం చేయడం విశేషం.






# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక

అదివారం 4-01-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 237 రూ॥ 6.00



న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్, హైదరాబాద్ 9908658888, 9989138678, 6281849354




## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

●ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు

●డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు

హైదరాబాద్, నేటిధాత్రి:

మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. శనివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన డీజీపీ.. గెరిల్లా ఆర్మీ ముఖ్య నాయకుడు బడ్సే సూక్కా అలియాస్ దేవాతో పాటు 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరితో పాటు.. తెలంగాణకు చెందిన రాజిరెడ్డి, అతని భార్య.. ఇద్దరూ లొంగిపోయారని తెలిపారు. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి దేవా అని.. ఎన్ఐఏ నుంచి దేవా పైన రూ. 75 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్య, మంకు, అండా ఇలా మొత్తం 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ అడ్లూరి ఈశ్వరి ఉన్నారని తెలిపారు. 2ఎల్ఎంజీ, అమెరికన్ మేడ్ కోల్ట్ గన్, ఇజ్రాయెల్ మేడ్ టవర్ వేపన్, 8 ఏకే47 గన్స్, 8 ఎస్ఎల్ఆర్ వెపన్స్, 4 బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ సమర్పించినట్లు డీజీపీ తెలిపారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చివేసే హేమోనిషాన్ 19 సైతం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు. ఇక పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవారని.. ఇప్పుడు వారి సంఖ్య 66కు చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్‌జీ పూర్తిగా క్షీణించినట్లు అర్థమవుతోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒక్కరు మాత్రమే తెలంగాణ స్టేట్ కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరించారు. సీఎం పిలుపుతో మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ. 5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ. 4 లక్షలు, మిగతా సభ్యులకు రూ. 1 లక్ష రివార్డు అందజేస్తున్నట్లు తెలిపారాయన. మొత్తంగా లొంగిపోయిన వారికి రూ. 1.80 కోట్లు రివార్డు అందిస్తామన్నారు. తక్షణ సాయంగా రూ. 1 లక్షల చొప్పున ఇస్తున్నట్లు డీజీపీ తెలిపారు. ఇప్పటి వరకు 576 మంది మావోయి స్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. తమకు న్న సమాచారం ప్రకారం మావోయిస్టుల్లో తెలం గాణ నుంచి 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఐదుగురు సెంట్రల్ కమిటీలో, నలుగురు స్టేట్ కమిటీ వారు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

●అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు

●అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

●అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండ..

●అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టిన భట్టి

హైదరాబాద్, నేటిధాత్రి:


తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో ఇవాళ ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు(శనివారం) ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.నిఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క.నినినిగతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్



రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.



## పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

●స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం

●ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

●గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

●అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి.గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి. పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇ ళ్ళు మంజూరు చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.



## సీఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

●పెట్టుబడుల్లో ఎపికి అగ్రస్థానంపై ఆనందం

●హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య

అమరావతి, నేటిధాత్రి:

పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ? అఓఎఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ –డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

●శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు

●రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఏపీ

●పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బీఆర్ఎస్

●చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సీఎం కేసీఆర్

●కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, నేటిధాత్రి:

బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నది పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు.



కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

## కాలుష్య పరిశ్రమలపై గట్టి చర్యలు

మంత్రి కొండా సురేఖ వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:

చౌటుప్పల్ ప్రాంతంలో పలు ఫార్మా కంపెనీలు కాలుష్యకారకంగా మారుతున్న క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలి గట్టి చర్యలు తీసుకుంటోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. చౌటుప్పల్‌లో 8 పరిశ్రమలకు జరిమానా విధించామన్నారు. మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భహంగా మాట్లాడుతూ...భువనగిరి ప్రాంతంలో 18 పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని, ఎక్కడైనా పరిశ్రమలు వాతావరణాన్ని కలుషితం చేస్తుంటే తమకు ఫిర్యాదు చేయొచ్చని సురేఖ తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. కొండగట్టు, వేములవాడ తదితర ఆలయాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని తమ సర్కారు హయాంలో అభివృద్ధి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సురేఖ అన్నారు. చౌటుప్పల్‌లో పారిశ్రామిక కాలుష్యంపై సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, కొండగట్టు ఆలయాభివృద్ధిపై భారాస సభ్యుడు ఎల్.రమణ ప్రశ్నించగా.. మంత్రి ఈ మేరకు స్పందించారు. ఇకపోతే ప్రత్యేక ప్రస్తావనల కింద సభ్యులు పలు ప్రశ్నలు అడిగారు. మత్స్య సహకార సంఘాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలని భారాస సభ్యుడు బండా ప్రకాశ్ కోరారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో అవినీతి జరిగిందని.. దీనిపై సిట్టింగ్ జడ్జి లేదా సభా సంఘంతో విచారణ జరిపించాలని తీన్మార్ మల్లన్న కోరారు. మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని భాజపా సభ్యుడు మల్క కొమరయ్య విన్నవించారు. ఎంఐఎం సభ్యుడు ఎఫెండీ, భారాస సభ్యులు వాణీదేవి, నవీన్ తదితరులు అడిగిన ప్రశ్నలను నోట్ చేసుకున్నామని మంత్రి వివేక్ తెలిపారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమీ..ఇప్పుడు చేస్తున్నదేమిటి



●పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా

●నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## కొండగట్టు అంజన్న..నా ప్రాణదాత



●స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

●అపలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన


జగిత్యాల, నేటిధాత్రి:

కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయట పడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులపై డీజీపీకి పిర్యాదు?




## పేదల కోసం ఎప్పుడైనా పిర్యాదు చేశారా?




నేటిధాత్రి, వరంగల్

పోలీసులపై ఫిర్యాదు చేసిన సదరు నాయకుడి కుమారునిపై దాదాపు పదేళ్ల క్రితం నమోదు చేసిన కేసులో, న్యాయవ్యవస్థపై నమ్మకంతో కోర్టులో పోరాడి చివరకు నిరపరాధిగా తేలిన ఘటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. డిసెంబర్ 23, 2025న కోర్టు ఆ కేసులో విముక్తి ప్రకటించడంతో అప్పట్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేసిన అదే నాయకుడు, ఇప్పుడు మాత్రం భిన్న వైఖరిని అవలంబిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### అప్పుడూ కోర్టే.... ఇప్పుడూ కోర్టే కదా?

తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లపై నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులను, కోర్టు పరిధిలోకి వెళ్లకముందే "తప్పుడు కేసులు"గా ముద్ర వేయడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తమ కుమారుడి విషయంలో న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందిన నాయకుడు, ఇప్పుడు ఇతరుల విషయంలో అదే న్యాయవ్యవస్థపై ఎందుకు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### డీజీపీకి లేఖలు..ఉద్దేశం ఏమిటి?

కేసులు నమోదైన వెంటనే వాటిని తప్పుడు కేసులుగా పేర్కొంటూ పోలీసు అధికారులపై విచారణ జరపాలని డీజీపీకి వినతిపత్రాలు ఇవ్వడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. చట్టబద్ధంగా విధులు నిర్వహించిన పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఇబ్బంది పడేది ప్రజలే

తూర్పు నియోజకవర్గంలో సాగుతున్న ఈ రాజకీయ పంచాయతీల వల్ల చివరకు నష్టపోయేది సామాన్య ప్రజలేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసులు పెట్టిన వారిని భయభ్రాంతులకు గురిచేయడం, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తేవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అంటున్నారు.

### అభివృద్ధి ఎక్కడ? రాజకీయాలు ఎక్కడ?

వరద బాధితులు సహాయం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తుండగా, మరోవైపు తూర్పు నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. అన్ని కార్యాలయాలు హన్మకొండలోనే ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఈ అంశాలపై పోరాటం చేయాల్సిన నాయకులు గ్రూపు రాజకీయాల్లో మునిగిపోయారని విమర్శలు వస్తున్నాయి.

### న్యాయవ్యవస్థను నమ్మితే, అందరికీ సమానంగా నమ్మాలి

న్యాయస్థానాల్లో తేలాల్సిన అంశాలపై ముందే తీర్పులు ఇవ్వడం, అదే న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని చెప్పుకునే నేతలకు శోభించదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. రాజకీయ పోటీలు ఉంటే నేరుగా తేల్చుకోవాలి కానీ, ప్రజల సమస్యలు, అభివృద్ధిని పక్కదారి పట్టించకూడదని స్థానికులు హితవు పలుకుతున్నారు.

- న్యాయవ్యవస్థపై నమ్మకం, అవసరానికేనా?
- అప్పుడొక న్యాయం. ఇప్పుడొక తీర్పా?
- కోర్టులో తేలాల్సిన విషయాలపై ముందస్తు ముద్రలు సరికాదని విమర్శలు

### ప్రజల కోసం పనిచేద్దాం..రాజకీయాలకు హద్దులు పెట్టేద్దాం

పక్క నియోజకవర్గాలు అభివృద్ధిలో ముందుండగా, వరంగల్ తూర్పు మాత్రం గ్రూపు రాజకీయాలు, సమావేశాలతోనే పరిమితమవుతుందన్న విమర్శలు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా నాయకులు రాజకీయ లాభాలకన్నా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులపై బస్వరాజు సారయ్య వ్యాఖ్యలు

# దళితులను అవమానించడమే: సంఘీ ఏలేందర్




వరంగల్, నేటిధాత్రి.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులను తప్పుడు కేసులుగా చిత్రీకరిస్తూ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య డీజీపీకి లేఖ రాయడం సమస్త దళిత సమాజాన్ని అవమానించడమేనని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఏలేందర్ విమర్శించారు. శుక్రవారం వరంగల్‌లోని తమ్మెర భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత డిసెంబర్ 24న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య డీజీపీకి రాసిన లేఖను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్, మట్టేవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రాజకీయ కక్షతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసులు నమోదు చేయించారని లేఖలో పేర్కొనడం ద్వారా అన్ని అట్రాసిటీ కేసులు అబద్ధాలేనన్న భావనను ప్రజల్లో కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెవరు ఫిర్యాదు చేశారో, ఏ ఆధారాలపై కేసులు నమోదయ్యాయో స్పష్టంగా పేర్కొనకుండా, అన్ని అట్రాసిటీ కేసులపై విచారణ జరపాలని కోరడం సరికాదని ఆయన అన్నారు. ఇది ఎమ్మెల్సీ విజ్ఞతకే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. మీరు విమర్శిస్తున్నది మీ పార్టీ నాయకులనో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాన్నో, లేక గతంలో విధులు నిర్వహించిన ఎస్టీ వర్గానికి చెందిన ఏసీపీని తట్టుకోలేక ఇలా మాట్లాడుతున్నారా? అని సంఘీ ఏలేందర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ వ్యాఖ్యలను గమనిస్తే ఎస్సీ, ఎస్టీలు ఉన్నత పదవుల్లో ఉంటే అధికారాన్ని దుర్వినియోగం చేస్తారన్న దురుద్దేశపూరిత ఆలోచన స్పష్టంగా కనిపిస్తోందని ఆయన మండిపడ్డారు. ఇటువంటి మనస్తత్వాన్ని వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏ రాజకీయ నాయకుడైనా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో జోక్యం చేసుకుంటే, దళితుల ఓట్ల ద్వారానే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

# వరంగల్ తూర్పులో వర్గపోరు..

# అభివృద్ధిలో వెనుకబడిన ఓరుగల్లు!




నేటిధాత్రి, వరంగల్ :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అధికార పార్టీ అంతర్గత కలహాలు మళ్ళీ చర్చనీయాంశమయ్యాయి. వరంగల్ తూర్పు పోలీసు అధికారులపై రాష్ట్ర డీజీపీకి పిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. స్థానిక సమస్యలు, ప్రజా సమస్యలపై కాకుండా వర్గపోరు, ఆధిపత్యం, పదవుల కోసం జరుగుతున్న కసరత్తులు, గ్రూపు పోరాటాలు ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయి. మరోవైపు, వరద బాధితుల నష్టపరిహారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కోసమే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టగా, అధికార నాయకులు మాత్రం అంతర్గత రాజకీయాలు, ఆధిపత్య పోరాటాల్లో మునిగిపోయారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సమస్యలు పక్కన పడుతున్నాయన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. అభివృద్ధి పరంగా పరిశీలిస్తే, వరంగల్ తూర్పు పక్క నియోజకవర్గమైన పశ్చిమతో పోలిస్తే వెనుకబడింది. ముఖ్యంగా నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల పురోగతిలో తూర్పు ప్రాంతం నిర్లక్ష్యం గురవుతోంది. ఇంకా ప్రభుత్వ కార్యాలయాలన్నీ




హన్మకొండలోనే కొనసాగుతుండటం స్థానికులకు ఆవేదన కలిగిస్తోంది. సమస్యలను పరిష్కరించడంలో కాకుండా వర్గపోరు, అంతర్గత రాజకీయాలతో ముందంజలో ఉండే నాయకుల ధోరణి స్థానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. "పదవుల కోసం పోరాటాలు, అధికార పార్టీ రెండు వర్గాల మధ్య తూర్పు నాయకుల ప్రవర్తన వింతగా కొనసాగుతున్నా, ప్రజా ప్రయోజనాల కోసం ఒక్క అడుగు ముందుకు వేయడం లేదు" అనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రజలు ఆశిస్తున్నది అభివృద్ధి, పారదర్శక పాలన. కానీ రాజకీయ నాయకులు మాత్రం సమీకరణాల గణాంకాల్లో చిక్కుకుని వరంగల్ తూర్పు ప్రజల ఆకాంక్షలను మరచిపోయినట్టే కనిపిస్తున్నారు.




# అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న ముడిమ్యాల పంచాయతీ కార్యదర్శి

పంచాయతీ పరిధి111జీవోలో అక్రమ వెంచర్, పదుల సంఖ్యలో భారీగా ఫామ్ హౌస్ నిర్మాణాలు



- పిర్యాదు చేసిన చర్యలు శూన్యం, నోటీసులతో చేతులు దులుపుకున్న వైనం
- కార్యదర్శి అండతోనే అక్రమనిర్మాణాలు కొనసాగుతున్నయన్న ఆరోపణలు
- పరోక్షంగా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నరన్న ఆరోపణలు
- పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు


చేవెళ్ల, నేటిధాత్రి:

చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండలపరిధిలోని ముడిమ్యాల గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి తీరే వేరు. ముడిమ్యాల గ్రామపంచాయతీ పరిధిలో 111జీవోలో అక్రమంగా లే అవుట్లు చేసి, ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అంశాన్ని స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయిన కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొదట నోటీసులిచ్చామని సెప్పిన కార్యదర్శి తరువాత 2 నెలలుగా పట్టించుకోలేదని గ్రామస్తులు పలువురు ఆరోపించారు.

వివరాల్లోకి వెళితే... చేవెళ్ల మండలం 111జీవో పరిధిలోని ముడిమ్యాల రెవెన్యుపరిధిలో సర్వే నెంబర్ 121 లో 9 ఎకరాలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా లే అవుట్లు చేసి యదేచ్ఛగా భారీగా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఎక్కడ చూసిన అక్రమానిర్మాణాలే కళ్ళకు కట్టినట్టే కనిపిస్తున్నాయి.

### కార్యదర్శి అండతోనే అక్రమాలు :

కార్యదర్శికి అక్రమపద్దతిలో ముడుపులు చెల్లించడంతోనే అక్రమార్కులను ప్రోత్సహస్తున్నారనే విమర్శలు వెలువేత్తు న్నాయి.




దీనితో ముడిమ్యాల పంచాయతీ కార్యదర్శి అండదండలు మెండుగా ఉన్నట్లు స్థానికులు గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి. అక్రమనిర్మాణాలను మొదటి దశలోనే నిలిపి వేయాల్సిన పంచాయతీ కార్యదర్శి 111జీవోలో అక్రమనిర్మాణాలు పూర్తికావస్తున్న నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తున్నారు. నెలరోజుల క్రితం నోటీసులు మాత్రమే ఇచ్చారు. అయినా నిర్మాణాలు యతేచ్ఛగా కొనసాగిస్తుండటంతో కార్యదర్శి తమకేమి తెలియదన్నట్టు వ్యవహారిస్తున్న తీరు సరైనది కాదని పలువురు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఇందులో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి పాత్ర భారీగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# అధికారులూ...ఈ ప్రశ్నలకు మీ వద్ద సమాధానముందా...!?

- ప్రమాదకర రసాయన పరిశ్రమ మాకొద్దంటూ.."యువత ఇంటింటి ప్రచారం"..!
- కర్మగార యాజమాన్యంతో కుమ్మక్కైన వారు ఎవరైనా వారిని.."ప్రజాక్షేత్రంలో నిలబెడతాం"..!
- ప్రజారోగ్యమై ప్రధాన లక్ష్యమంటూ.."యువత ఊరూరా విస్తృత ప్రచారం"..!
- పరిశ్రమ రద్దయేంతవరకు పోరాటాన్ని మరింతగా ఉధృతం చేస్తాం

జహీరాబాద్,నేటిధాత్రి:

ప్రజారోగ్యాన్ని, పంచభూతాల్ని, పంచాయతీ అభివృద్ధికి ప్రయోజనం కలిగించే పరిశ్రమలు ఏవైనా సంపూర?ంగా సహకరిస్తాం. ఫెవికాల్, ప్లైవుడ్ పరిశ్రమలను అడ్డుపెట్టుకొని ప్రాణాంతకమైన కెమికల్, రసాయన పరిశ్రమలను ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోమని, గతంలో సైతం గ్రామ శివారులో ఒక పేరు నా అనుమతి పొంది.. మరో పరిశ్రమ కొనసాగుతుందని.. ఇట్టి జటలమైన సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని.. మరో మారు మోసపోయే పరిస్థితి లేకుండా ఉండేందుకే ఉద్యమాన్ని చేపడుతున్నామని, పరిశ్రమ ఏర్పాటు విషయమై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే పనులు చకచగా కొనసాగుతున్నాయని.. ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని, అందుకు పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు సంపూర?ంగా సహకరించాలని.. డబ్బులకు కక్కుర్తి పడి కర్మాగారంతో కుమ్మక్కై యాజమాన్యానికి సహకరించే వ్యక్తులు ఎవరైనా వారిని ఉపేక్షించేది లేదని.. తప్పనిసరిగా.."ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని" యువత ఊరురా ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో గురువారం రసాయన పరిశ్రమకు వ్యతిరేకంగా ఊరూరా ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అనిల్ కుమార్, కృష?, మల్లేష్,







తదితరుల ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో యువత.. మల్గి, డప్పూర్, అత్నూర్, వడ్డీ, న్యాల్ కల్, శంషాల్లాపూర్, కరా?టకలోని ఇమాంబాద్ గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అందుకు ఆయా గ్రామాల్లో ప్రజానీకం సానుకూలంగా స్పందించడం పట్ల యువత సంతోషం వ్యక్తం చేశారు.

### ఈ నెల జరిగే "ప్రజాభిప్రాయ సేకరణ"లో స్పష్టత ఇవ్వాల్సిందే..!

ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఉత్తర్వుల మేరకు జిల్లాకు చెందిన వివిధ శాఖాధికారులు పరిశ్రమ ఏర్పాటు పై స్థానిక ప్రజానీకానికి మౌఖికంగా కాకుండా, ఆధారాలతో సహా ప్రజలకు అవగాహన కల్పించాలని యువత స్పష్టం చేశారు. సభకు తరలిరానున్న ప్రజానీకానికి అడ్డుకోకూడదని, గ్రామసభకు వచ్చే ప్రతి ఒక్కరిని స్వాగతించి సహకరించాలని యువత పోలీసులకు విన్నవించారు. పరిశ్రమ ఏర్పాటులో ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రజా ఆరోగ్యాన్ని, పంచభూతాల్ని సంరక్షించేలా ఉన్నతాధికారులు స్పష్టం చేయాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

### యాజమాన్యంతో కుమ్మకైతే.."ప్రజా క్షేత్రంలో నిలబెడతాం"..!

ప్రజాసంక్షేమం కోసం కొనసాగుతున్న ఉద్యమంలో యువతకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సంపూర?ంగా సహకరించాలని, లాభాపేక్ష ధోరణితో వ్యవహరించి కర్మకార యాజమాన్యంతో కుమ్మకైతే అట్టి వ్యక్తులు ఎవరినైనా ఉపేక్షించేది లేదని, ప్రజాక్షేత్రంలో నిలబెట్టి నిలదీస్తామని యువత హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రాణాలైనా ఇస్తాం.. అంతేగానే ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేసే అట్టి పరిశ్రమలను.. ఈ పరిస్థితిలో కొనసాగించమని, తప్పనిసరిగా అడ్డుకొని తీరుతామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామసభకు వందలాదిగా తరలిరావాలని యువత పిలుపునిచ్చారు. ఊరూరా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించిన వారిలో ఆయా గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో యువత హాజరయ్యారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట, హన్మకొండ, నేటిధాత్రి:

తెలంగాణ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని హసన్ పర్తి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకృష? వెల్లడించారు. 2026 -27 విద్యా సంవత్సరం లో 5వ తరగతి నుంచి 9వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు జనవరి 21 తేది లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. విద్యార్థులు కుల, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె తెలియజేశారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




# సేంద్రియ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం: మంత్రి తుమ్మల

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయానికి సముచిత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. మండలిలో ఆయన ప్రశ్నరలకు సమాధానం ఇస్తూ..కేంద్రం సైతం ఈ సేద్యాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు తీసుకొచ్చిందని.. అయితే, గత భారాస సర్కారు హయాంలో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల తెలంగాణలో సేంద్రియ సాగు సరిగా జరగలేదన్నారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం కింద గత సంవత్సరం రూ.95 కోట్లు చెల్లించామని, ఈ సారి పరిహారాన్ని త్వరలో రైతుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో యాప్ ద్వారా రైతులందరికీ యూరియా సక్రమంగా అందుతోందని తుమ్మల వివరించారు. యాప్ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోళ్లు విజయవంతమయ్యాయని, అదే తరహాలో యూరియాకూ యాప్ తెచ్చామన్నారు. భారాస సభ్యులు దాసోజు శ్రవణ్‌కుమార్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు బదులిచ్చారు.

# క్యాలెండర్ ఆవిష్కరణలో పాలొన్న ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్



**దుగ్గొండి,నేటిధాత్రి:**హైద్రాబాద్ మియాపూర్ లో ఉమ్మడి పాలమూర్ ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాల అధ్యర్యము లో ముద్రనుంచి న క్యాలెండర్ ఆవిష్కరణ లో వనపర్తి జిల్లా అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ పాల్గొన్నారు . ఈసందర్భంగావక్తలుమాట్లాడుతూ ప్రతి సంవత్సరం వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ అదుకేమెన రీతిలో ప్రింట్ చేయిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక సావిత్రిబాయి పూలే జయంతి రోజున ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టిన అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను అభినందించారు. క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. తదనంతరం డా" సతీష్ యాదవ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో.. అధ్యక్షత వహించిన సతీష్ యాదవ్, ముఖ్య అతిథులు మాజీ సబ్ రిజిస్టర్ మల్లారెడ్డి, ఐలాండ్ నర్సిరెడ్డి,ఆఫీసర్ కడుకుంట్ల కురుమయ్య, గోపాల్ , కోటయ్య, అనిల్, దశరథ్ నాయక్,విశిష్ట అతిథులు కరెంట్ ఆఫీసర్ సందీప్ రెడ్డి,పెద్దలు భాస్కర్ రెడ్డి, కాంట్రాక్టర్ జగత్ పల్లి రమేష్ యాదవ్,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారని సతీష్ యాదవ్ ఒక ప్రకటన లో తెలిపారు

# తొలిమహిళా ఉపాధ్యాయురాల్లు సావిత్రిబాయి పూలే



**దుగ్గొండి,నేటిధాత్రి:**భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మల్లెపల్లి సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మల్లెపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించగా సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ పాల్గొని ఘననివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి త్యాగం, విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడి ఆమె జీవితం అందరికీ మార్గదర్శకమని చూపారాన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు గాజు శివాజీ,కుక్కమూడి కవిత,ద్యాగం రాణి



నర్సింగం,రాజేందర్ అపర్?,మాజీ సర్పంచ్ చాతరాశి నాగేందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మాజీ ఉప సర్పంచ్ పొన్నాల ప్రతాపరెడ్డి,మహిళా సంఘం సీసీ వేల్పుల సుజాత,గ్రామ పెద్దలు ఇట్టబోయిన ఐలయ్య,గాజు చిన్న రాజయ్య,కుక్కమూడి సాంబయ్య,గ్రామ మహిళలు కశిబొజ్జుల రాజేశ్వరి,కుక్కమూడి కర?,తలారి రజిత,మైదం ప్రవంతి,ఆశా వర్కర్ మైదం సరోజన,యూత్ సభ్యులు ద్యాగం శివాజీ,పొన్నాల మైపాల్,కుక్కమూడి గోవర్ధన్,చిరంజీవి,మైదం దిలీప్,కుక్కమూడి స్వామి,శ్రీనివాస్,ప్రదీప్,సిద్దు,ఇల్లందుల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం

▶▶ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా"ఏ.చంద్రశేఖర్

▶▶ ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్



**జహీరాబాద్,నేటిధాత్రి:**కోహిర్ మండలంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డాఎఏ.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షేమా పథకాలను అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ , కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాక్సూద్ అహ్మద్ గారు,నరసింహా రెడ్డి,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, రాందాస్, మహిళ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్,మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్,నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు


▶▶ మహిళా లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే



**మంచిర్యాల,నేటిధాత్రి:**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో సావిత్రిబాయి 195 వ జయంతి వేడుకలను ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్ష వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. నర్సింగ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 1831 జనవరి,3న మహారాష్ట్రలో జన్మించింది అని అన్నారు.ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో కలసి 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించింది అన్నారు.కుల వివక్ష, మహిళా విద్యకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తిని తెలిపారు.జనవరి 3న ప్రతి సంవత్సరం ఆమె జయంతి కార్యక్రమాలు తెలంగాణలో జరుపుకుంటారని,అలాగే అలాగే తెలంగాణ ప్రభుత్వం ఈరోజున మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. నాగరాజ్,మంచిర్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్,మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులు మొగిలి,జిల్లా నాయకులు అరుణక్కనగర్ ప్రధాన కార్యదర్శి భోగ శంకర్,మహిళ విభాగం నియోజవర్గ నాయకురాలు కన్నూరి మహేశ్వరి,మహిళా నాయకురాలు రౌతు లక్ష్మి,విజయలక్ష్మి,నీలమ్మ, జ్యోతి,శ్రద్ధ, విజయ,రజిత,అనసూర్య,కల్పన, రాంబాయి,నాయకులు ఏ.కాంతయ్య, ఎస్.అంకుల్,ఎస్.కొమురయ్య, శ్యామూల్,నిమ్మ రాజశేఖర్,బి. రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ

▶▶ నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా అధ్యక్షులు



**ముత్తారం,నేటిధాత్రి:**పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ లతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు.

# తొలిమహిళా ఉపాధ్యాయురాల్లు సావిత్రిబాయి పూలే



**దుగ్గొండి,నేటిధాత్రి:**భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మల్లెపల్లి సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మల్లెపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించగా సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ పాల్గొని ఘననివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి త్యాగం, విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడి ఆమె జీవితం అందరికీ మార్గదర్శకమని చూపారాన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు గాజు శివాజీ,కుక్కమూడి కవిత,ద్యాగం రాణి నర్సింగం,రాజేందర్ అపర్?,మాజీ సర్పంచ్ చాతరాశి నాగేందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మాజీ ఉప సర్పంచ్ పొన్నాల ప్రతాపరెడ్డి,మహిళా సంఘం సీసీ వేల్పుల సుజాత,గ్రామ పెద్దలు ఇట్టబోయిన ఐలయ్య,గాజు చిన్న రాజయ్య,కుక్కమూడి సాంబయ్య,గ్రామ మహిళలు కశిబొజ్జుల రాజేశ్వరి,కుక్కమూడి కర?,తలారి రజిత,మైదం ప్రవంతి,ఆశా వర్కర్ మైదం సరోజన,యూత్ సభ్యులు ద్యాగం శివాజీ,పొన్నాల మైపాల్,కుక్కమూడి గోవర్ధన్,చిరంజీవి,మైదం దిలీప్,కుక్కమూడి స్వామి,శ్రీనివాస్,ప్రదీప్,సిద్దు,ఇల్లందుల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవం



**కేసముద్రం,నేటిధాత్రి**

:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. మహిళలకు విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదన్న ఆలోచనతో ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.మహిళలు విద్య, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



**నడికూడ,నేటిధాత్రి:** మండలంలోని కంతాత్మకూర్ గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలతో కలిసి నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీఓ రామకృష?స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగాఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించిన ఎంపీడీఓ రామకృష?,నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను లబ్ధిదారులతో కలిసి ఎంపీడీఓ రామకృష?,సర్పంచ్ కోంగంటి తిరుపతి పంచాయతీ కార్యదర్శి శ్రీమతి భార్గవి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు, ఇందుకోసం గ్రామాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు త్వరలోనే ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించాలని తెలియజేశారు.అనంతరం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు, అలాగే మరుగుదొడ్లు లేని వారు వెంటనే నిర్మించాలని తెలిపారు,పెన్షన్ లబ్ధిదారులతో సమావేశం అయినా ఎంపీడీఓ వారి సమస్య కు న్యాయం చేస్తా అని మాట ఇచ్చారు.గ్రామ పంచాయతీ పరిసరాలను పరిశీంచారు,అంగన్వాడీ సెంటర్ కిరాయి లో ఉన్నందున్న చిన్న బడి లో వచ్చే విధంగా మార్చాలి అని ఎంపీడీఓ కి సర్పంచ్ కోంగంటి తిరుపతి తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

▶▶ సావిత్రిబాయి పూలే పోరాటం వలనే మహిళలకు విద్యా అవకాశాలు

▶▶ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి, నేటి ధాత్రి:** మహిళల హక్కులు విద్యను అందించడం కోసం సామాజిక సంస్కరణ ఉద్యమాలను కొనసాగిస్తూ దళిత మహిళలతోపాటు అగ్రవరా?ల మహిళలకు కూడా విద్యను అందించిన ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూ లే అని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సావిత్రి పూలే భాయ్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో నాగేల్లి ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సాధన పెల్లి ధర్మేందర్, కడియాల క్రాంతి కుమార్, మామిండ్ల వీరారెడ్డి, రవి, ఓదెల రవి, సామల రాజు, పరికి రత్నం, పోడేటి సాగర్, ముత్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి


▶▶ మొహోన్నత వ్యక్తి సావిత్రిబాయ్ పూలే

▶▶ మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్



**పరకాల,నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఒకటో వార్డు సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ సంఘసంస్కర్త,భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,స్త్రీ సాధికారత కోసం విశేషంగా కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు.మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి గణం నివాళులు అర్పించినారు.విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచినారు.మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ దళితులు, మహిళల హక్కుల కోసం అవిరాళంగా పోరాడిన దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించిన మహనీయురాలని కొనియాడినారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జి. ఎఫ్సి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిరయాన్ని వెనక్కి తీసుకోవాలి



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఝరాసంగం మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించడం రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన ఈ పథకానికి గాంధీజీ పేరు చరిత్రాత్మకంగా అనుసంధానమై ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, రైతులు, పేదల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్ల హక్కులు, ఉపాధి భద్రత కోసం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకం కలెక్టర్ ప్రావీణ్య




**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులే రోల్ మోడల్ అని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల కోసం తొలి పాఠశాలను స్థాపించిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా,జహీరాబాద్ నియోజకవర్గ (ఎం పి పి ఎస్) రెజింతల్, న్యాల్కల్ మండల ప్రధానోపాధ్యాయులు సఫియ సుల్తానా భాగ్యసాములుగా పాల్గొన్నారు,

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ వారం అన్నదానం



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు.



ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3050 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమాని రేణెంగి రవి తిరుపతి నుండి విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు ఘాలి కృష?, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వి. విష?, మారం ప్రసాద్, మీసాల పీటర్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కమిటీ అహర్నిశలు కృషి



▶▶ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ సభ్యుల

**వరంగల్,నేటిధాత్రి:**వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇటీవల ఎలాంటి వేడుకలకు గానీ, కార్యక్రమాలకు గానీ కూరగాయల మార్కెట్ టెండర్ నిధుల నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని స్పష్టంచేశారు. కూరగాయల మార్కెట్ శ్రేయస్సు, అభివృద్ధి కోసమే ప్రస్తుతం ఉన్న కమిటీ అహర్నిశలు కష్టపడుతోందని తెలిపారు. మార్కెట్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, వ్యాపారులు, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీపై ఎవరైనా ఆరోపణలు చేస్తే, వాటిని బహిరంగంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆరోపణలు చేసే ముందు సంబంధిత కార్యవర్గ సభ్యులను హెచ్చరించి, సరైన ఆధారాలతో మాట్లాడాలని సూటిగా ప్రశ్నించారు.నిఎలాంటి చర్చకైనా సిద్ధమేనని, పారదర్శకంగా వ్యవహరించడమే తమ విధానమని కమిటీ సభ్యులు వెల్లడించారు. మార్కెట్ అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్నామని తెలిపారు. కూరగాయల మార్కెట్ కు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని రాజకీయ రంగు పులుమడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. మార్కెట్ అభివృద్ధే అందరి లక్ష్యంగా ఉండాలని, రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికలకు కసరత్తు

▸▸ జహీరాబాద్లో ఆరు గ్రామాలు విలీనం ఎరిగిన వార్డుల సంఖ్య



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరి ధిలో అభివృద్ధి కుంటుపడి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. జహీరాబాద్ మున్సిపాలి టీలో 2019లో ఎన్నికలు జరిగిన ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. దీంతోపాటు మున్సిపల్ పరిధిలో చుట్టూ ఉన్న గ్రామాలు అల్లిపూర్, పస్తాపూర్, తమ్మడపల్లి, చిన్న హైదరాబాద్, హోతి (కే) గ్రామాలను కలుపుతూ మేజర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు పెద్ద మున్సి పాలిటీగా ఏర్పడి నిధులు ఎక్కువగా వస్తాయని ఆశపడ్డప్పటికీ నిధులు రాకపోవడమే కాకుండా ఎన్నికలు నిర్వహించకపోవడం ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు లేకపోవడంతో అభి వృద్ధి పడకేసింది. గతంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా ప్రస్తుతం 37 వార్డులుగా ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ కూడా తయారు చేశారు. ఇందులో 39వేల 352 మంది పురుష ఓటర్లు ఉండగా 39వేల 467 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సజావుగా జరిగి మున్సిపల్ కౌన్సిలర్ గా, చైర్మన్ గా ఎన్నికైన నాటి నుంచి అభివృద్ధి పనులు సాగుతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలె జయంతి



**చందుర్తి, నేటిధాత్రి:** ఈరోజు భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని్రావీ ాాఎ=× వీ్రూా చందుర్తి పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయినిలైనవేముల సుజాత, జ్యోతి, స్వప్న, హేమలత ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని వేముల సుజాత మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలు. ఆమె చేసిన పోరాటాలు, సేవలు నేటి ఉపాధ్యాయులకు



స్ఫూర్తిదాయకం. బాలికల విద్యను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది''అని పేర్కొన్నారు.ఆమె మహిళా సాధికారత, సమానత్వం, విలువలతో కూడిన విద్య ప్రాముఖ్యతను వివరించారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాచకొండ ప్రసాద్, గ్జుం బాలకిషన్, కొత్తూరి శ్రీధర్, రాకం రవి, మరియు కాపిల్ల నరేష్ లు పాల్గొని, సన్మానం పొందిన ఉపాధ్యాయినిలను అభినందించారు.అలాగే సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా ముగిసింది.

# చదువు కోసం పోరాడిన అక్షర జ్యోతి

▸▸ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే
▸▸ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్



**కేసముద్రం,నేటిధాత్రి:** శనివారం కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు



నరేందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మధ్య యుగపు చీకటి రోజులలో సమాజం అంధకారంలో బంధించబడి పరిస్థితులు ఉన్న రోజులవి అన్నారు. మూఢవిశ్వాసాలతో, సాంఘిక దురాచారాలతో వెలుగొందుతూ.. స్త్రీలకు చదువుకునే అవకాశం లేక, స్త్రీలు అగాధాల్లోకి నెట్టబడుతున్న కాలంలో... భర్త జ్యోతిబాపూలే సహకారంతో చదువుకొని భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గాయించిందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మొదటి బాలిక పాఠశాలలను స్థాపించింది. స్త్రీ విద్యకు పునాది వేయడం జరిగింది. పుస్తకం పట్టిన చేతులు భవిష్యత్తును మార్చగలరని, అంధకారాన్ని చీల్చే విద్యా దీపం అని కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి నీలంతా బాగా చదువుకొని సమాజ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులైన కే పార్వతి, రాధాదేవిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బి సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళి యాకాంబరం, వి రాజేంద్ర చారి, బి బాలాపోరెడ్డి, కె రాములు, ఎం శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ ఏ కొప్పుల శంకర్, కె పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఒడపల్లి రాము, జి నాగరాజు, ఏ లింగయ్య, ఎస్ సునీల్, ఎస్ రాధాదేవి మరియు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి

▸▸ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి,నేటిధాత్రి:** దేశంలో మహిళా విద్యకు, సామాజిక సమానత్వానికి పునాదులు వేసిన విద్యాత ,భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం స్థానిక మహిళా యూనివర్సిటీ దగ్గర బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నేడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్, తిరుమల



తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక కూటమి నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ "అనేక అవమానాలను ఎదుర్కొని మహిళలకు చదువు నేర్పించిన సావిత్రిబాయి పూలే గారు నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత,ఆమె కృషి వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు."విగ్రహాలను ఆవిష్కరించడమే కాకుండా, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తమ జీవితాల్లో పాటించాలని పిలుపునిచ్చారు.విద్య మరియు సామాజిక న్యాయం పట్ల మన ప్రభుత్వం కట్టుబడి ఉందని, అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా రత్నం, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ,తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి బీజేపీ ఇంచార్జి సామంచి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ?, కూటమి నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి విద్యా సంస్కరణలు - ఎంపీ గురుమూర్తి



**తిరుపతి,నేటిధాత్రి:** తిరుపతి బి.సి. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కూడలిలో సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. ఎంపీతో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రసంగిస్తూ, మహిళల సాధికారత, అందరికీ విద్య అనే మహోన్నత లక్ష్యాలతో సావిత్రిబాయి పూలే గారు సుమారు 200 సంవత్సరాల క్రితమే అనేక సామాజిక అవరోధాలను ఎదుర్కొంటూ పోరాటం చేశారని గుర్తు చేశారు. మూఢనమ్మకాలతో నిండిన అప్పటి సమాజంలో మహిళలకు చదువు నేర్పేందుకు ఆమె చేసిన త్యాగం, జ్యోతిరావ్ పూలే గారితో కలిసి ముందుకు తీసుకెళ్లిన ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. మహిళల విద్య కోసం ఆమె కోరుకున్న ఆశయాలకు ప్రతీకగా మహిళా విశ్వవిద్యాలయం ముందు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఒక బ్యానర్ కొద్ది మందికే ప్రేరణనిస్తే, ఒక విగ్రహం తరతరాలకు కోట్ల మందికి స్ఫూర్తినిస్తుందని ఎంపీ అన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన బి.సి. సంఘర్షణ సమితికి, బి.సి. నాయకులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నాటి స్ఫూర్తిని కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలను సమూలంగా మార్చి, గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అందించేందుకు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. పాఠశాలల అభివృద్ధి, ఇంగ్లీష్ మీడియం విద్య, శుభ్రమైన వాతావరణం, తాగునీరు, యూనిఫార్ములు, పుస్తకాలు, అమ్మ ఒడి వంటి పథకాల ద్వారా విద్య నిరాటంకంగా కొనసాగేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రభుత్వాలు మారినా విద్యపై ఉన్న ఈ స్ఫూర్తి కొనసాగాలని, ప్రతి బిడ్డ మంచి చదువుతో ఉన్నత స్థాయికి ఎదగాలంటే అన్ని ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేయాలని ఎంపీ మద్దిల గురుమూర్తి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# నడికూడ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా పెద్ద బోయిన రవీందర్ యాదవ్



**నడికూడ,నేటిధాత్రి:** పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు నడికూడలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నార్లాపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ ను నడికూడ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా?పురం సర్పంచ్ పెండ్లి లక్ష్మి, కార్యదర్శిగా కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రాయపర్తి సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్, కోశాధికారి గా ధర్మారం సర్పంచ్ భాషిక ఎల్లస్వామి లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండలంలోని సర్పంచులు కుడ్ల మలహల్ రావు,చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక,చౌటుపర్తి గ్రామ సర్పంచ్ ఓదెల రూప,ధర్మారం గ్రామ సర్పంచ్ బాషిక ఎల్లస్వామి,కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత, ముస్త్యాల పెల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ కోడెపాక ముత్యాలు,పులిగిల్ల గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ,సర్వాపూర్ గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత,వరికోల్ గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి,కంఠాత్మకూర్ గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి,రాయపర్తి గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నడికూడ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామితో పాటు వివిధ గ్రామాల,మండల స్థాయి నాయకులు హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను అభినందిస్తూ,మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర?యించారు.

# శెట్టిపల్లి భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి,నేటిధాత్రి:** తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి శెట్టిపల్లి పరిధిలోని భూములను మరియు అభివృద్ధి పనులకు ప్రతిపాదించిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా,తిరుపతి పరిసర ప్రాంతాలను మోడల్ కాలనీలు గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. శెట్టిపల్లి ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ, విశాలమైన రహదారులు మరియు పచ్చదనానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు, ఇక్కడ నివసించే ప్రజలకు మెరుగైన ప్రమాణాలు కల్పించేందుకు తుడా నిరంతరం కృషి చేస్తుంది.శెట్టిపల్లి ప్రాంతం అభివృద్ధి అత్యంత కీలకమని, ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం,నీటి సరఫరా,సుందరీకరణ,విద్యుత్ సరఫరా,పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి తుడా ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.ప్రభుత్వ మరియు తుడా భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అనధికారిక లేఅవుట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంతకముందు అక్కడికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని శెట్టిపల్లి రైతులు,నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి తుడా అధికారులు,సర్వేయర్లు,ఇంజనీర్లు మరియు రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండానే రెడ్ మిక్స్ ప్లాంట్ నిర్వహణ

▸▸ విచారణకే పరిమితమైన మైనింగ్ అధికారుల పనితీరు
▸▸ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ యాదవ్



**నల్లబెల్లి,నేటిధాత్రి:** మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే రెడ్ మిక్స్ ప్లాంట్ నిర్వహణ గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ కు వినతి పత్రం అందించి తక్షణమే సిమెంట్ క్రషర్ ను తొలగించి విద్యార్థుల, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వలాభాల కోసం గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే సంబంధిత అధికారుల ను భయభ్రాంతులకు గురిచేసి క్రషర్ నిర్వహణ చేశారని. అలాగే ప్లాంట్ కు ఇరువైపులా ఉన్న కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు, రామాలయం కు వచ్చే భక్తులకు క్రషర్ ద్వారా వచ్చే దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నారని అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చేతులు దులుపుకున్నారు తప్ప క్రషర్ ను తొలగించి సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రెడ్ మిక్స్ ప్లాంట్ యజమానులపై చర్యలు తీసుకొని ప్లాంటును తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోలా లింగయ్య, బిక్షపతి, కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



**నడికూడ,నేటిధాత్రి:** మండల కేంద్రానికి చెందిన బొమ్మ బాబు మాతృమూర్తి బొమ్మ విజయ(63) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.తన మిత్రుడి తల్లి దశ దినకర్మ కి హాజరైన 2005 - 06 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులందరూ తోటి స్నేహితుడు బాబుకి రూ.20500 లు..ఆర్థిక సహాయం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో మిత్రులందరు పాల్గొనడం జరిగింది.

# సావిత్రిబాయి పూలే జయంతి ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



**జహీరాబాద్ ,నేటిధాత్రి:** ఝరాసంగం: భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే నేటితరం ఉపాధ్యాయులకు, మహిళలకు ఆదర్శప్రాయమని, ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఝరాసంగం ఎంపీడీవో మంజుల, ఎంపీవో స్వాతి, జ్యోతిబా పూలే కళాశాల, ఆదర్శ కళాశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు ప్రిసిల్లా, తేనవతి, నిర్మల పేర్కొన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గిరి మహారాజు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**జహీరాబాద్ ,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లో సమైక్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 2026 క్యాలెండర్ను దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్లో శ్రీ వైరస్య శిఖమని అవధూత గిరి మహారాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, సతీష్ సామ్రాట్, గోల్కొండ నేషనల్ వర్కింగ్ చైర్మన్ సి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ జే వీరేశం, సెక్రెటరీ సాయి శంకర్, వరప్రసాద్, డి శివకుమార్, శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘానికి చెందిన స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఆర్యవైశ్య నేతలు



**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ పత్రాల ను పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాంకు అందజేశామని సీనియర్ న్యాయవాది ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అయిత కృష? మోహన్ సెల్ నెంబర్ తెలిపారు పట్టణ ఆర్యవైశ్య గౌరవ సంఘం అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగబంది యాదగిరి ఈపూరి ప్రభాకర్ చుక్కయ్యాశెట్టి తదితరులు పాల్గొన్నారని కృష? మోహన తెలిపారు

# భక్తుల సౌకర్యాలపై అదనపు కలెక్టర్ ఎన్. రవి పరిశీలన



**అయినవోలు,నేటిధాత్రి:** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2026 సంవత్సరం జాతర ఏర్పాట్లను భక్తుల సౌకర్యార్థం అదనపు కలెక్టర్ ఎన్. రవి పరిశీలించారు. దేవాలయ ఆవరణలో చేపట్టాల్సిన వివిధ పనులను పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎస్.ఐ. శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కిషోర్, దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, సిబ్బంది కిరణ్ కుమార్ పాల్గొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆర్గనేజింగ్ సెక్రటరీగా ముద్దం రాఘవ రెడ్డి నియామకం



**మేడ్చల్ ,నేటిధాత్రి:** అలియాబాద్ మున్సిపాల్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనేజింగ్ సెక్రటరీగా ముద్దం రాఘవ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు తునికి రమేష్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కంతం కృష? రెడ్డి, మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, ఉపాధ్యక్షులు ముద్దం సుధాకర్ రెడ్డి, భూమి రెడ్డి నవీన్ రెడ్డి, సినియర్ నాయకులు అబ్బగౌని భాస్కర్ గౌడ్, మణికొండ నవీన్, వారాల మహిపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాటకారి బాబు, లింగోళ్ల శ్రీకాంత్ గౌడ్, పిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


# సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కుమార్ పటేల్ నూతన సర్పంచ్ సన్మానం



**జహీరాబాద్,నేటిధాత్రి:** నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత ఝరాసంగం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కుమార్ పటేల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కొల్లూరు గ్రామ పెద్దలు నందు పాటిల్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ చింతలగట్టు సుబాకాకర్, వార్డు సభ్యులు చింతలగట్టు ప్రకాష్, వడ్ల సాయినాథ్,మాజీ వార్డు సభ్యులు ఎం విషు?,నాయకులు ఎర్రోల కిష్టన్న,అక్కమ్మోల సంగన్న,సి హెచ్ సంగమేష్, దప్పూర్ హరి,మంగలి కిష్టన్న,ధార గోరక్నాథ్,మాలగారి రమేష్ తధితరులు కలిసి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి సార్ గారిని పూలమాలతో సన్మానించి స్వీట్ ఇవ్వడం జరిగింది..

# పురపాలికలే లక్ష్యం

▶▶ముస్సిపల్ ఎన్నికల సన్నాహాస సభలో ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ ,నేటిధాత్రి:** పురపాలికలే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు పనిచేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిహెచ్ఎంసి పూడూర్ – కిష్టాపూర్ పరిధిలోని తన నివాసంలో మున్సిపాలిటీల్లోని నాయకులతో శుక్రవారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయడి నేను మీకు అండగా ఉంటానన్నారు. రాజకీయ నాయకుడికి గెలవడమే అంతిమమని, సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ లక్ష్యమన్నారు. మన పరివార క్షేత్రాలు అనేక సమస్యల మీద కొట్లాడతాయని, వాటిని పరిష్కరించే సత్తా అధికారంలోకి వస్తేనే ఉంటుందన్నారు. అధికారం రాకపోతే మనం గెలిచిన వారి ఇంటి ముందు కాపలాకాయాల్సిందేనని, మస్కా కొట్టి పని చేయించుకునే పరిస్థితి పోవాలంటే మనం గెలవాలన్నారు. నా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఛైర్మన్, నీటి సంఘాల చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు ఏదీ ఓడిపోలేదన్నారు. మన కొట్లాట వల్ల జిహెచ్ఎంసి లో మన కార్పొరేటర్స్ కి 300 కోట్ల నిధులు వచ్చాయని గుర్తు చేశారు. బీజేపీ లెటర్ ప్యాడ్ మీద లెటర్ పెడితే కోట్ల నిధులు వచ్చాయన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, నందా రెడ్డి, హృదయకుమార్, కొరివి కృష?, చంద్రారెడ్డి, శోభమ్మ, రామోజీ, సురేష్, మోహన్ రెడ్డి, సుధాకర్, లక్ష్మమ్మ, శైలజ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పావని తదితరులు పాల్గొన్నారు.

# నాయకులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

▶▶బోరేగావ్ సర్పంచ్ నాగేందర్ పటేల్ పర్యాటకులు తరలి రావడంతో చర్చి ప్రాంగాణమంత కిటకిటలాడింది



**జహీరాబాద్, నేటిధాత్రి:** మెదక్ చర్చి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో రాష్ట్ర నలుమూల గెలిచిన సర్పంచ్లు పాటు పొరుగు ఝరాసంగం మండల బోరేగావ్ గ్రామ నూతన సర్పంచ్ నాగేందర్ పటేల్ విజయం సాధించిన తరువాత తమ కార్యకర్తలతో భక్తులతో, పర్యాటించి తరలి రావడంతో చర్చి ప్రాంగాణమంత కిటకిటలాడింది. భక్తులు మరియు నాయకులు ప్రార్థనల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోరేగావ్ పాస్టర్ భక్తులనుద్దేశించి దైవసందేశం చేశారు.ప్రభువైన యేసు అందరి హృదయాల్లో ఎల్లప్పుడూ లోక రక్షకుడిగా ఉండి పరలోకం నుంచే తన దీవెనలను అందిస్తాడన్నారు. నమ్ముకున్న వారి గుండెల్లో దైవ సహాయకుడిగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఆలపించిన యేసయ్య భక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామ్ చందర్, సిద్ధప్ప, రాజు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు స్పోర్ట్స్ యూనిఫామ్స్ ల పంపిణీ



**జహీరాబాద్ నేటి ధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ ము,ఝరాసంగం మండల్ ,దేవరం పల్లి మండల పరిషత్తు స్కూల్ లో విద్యార్థుల కు స్పోర్ట్స్ యూనిఫామ్స్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.దేవరంపల్లి పల్లి గ్రామానికి చెందిన చాకలి శేఖర్ అదే పాఠశాలలో చిన్న తనం లో చదువు కొని తాను చదువుకున్న పాఠశాలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ లను పంపిణీ చేసి సేవ దృక్పధాన్ని చాటుకున్నారు. ఈ చిన్న పాటి సేవ చెయ్యడం చాలా సంతోషం అని తెలియజేసారు.సమాజంలో అందరు కూడా తాను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల కు ఎదో ఒక సేవ చెయ్యాలని సూచించారు.చిన్న చిన్న సామాజిక సేవలు కూడా సంతృప్తి ఇస్తాయని ఝరసంఘం మండల విద్యాధి కారి శ్రీనివాస్ లు అన్నారు. సామాజిక సేవ చెయ్యడం లో అందరూ పోటీ పడాలి అని గ్రామ సర్పంచ్ రవి పాటిల్ అన్నారు. అదే పాఠశాల లో చదువు నేర్పిస్తున్న భవాని ప్రధానోపాధ్యాయురాలు కూడా విద్యార్థులకు షూ లను, మరియు ఐడెంటి కార్డ్ లను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధుల కు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, సర్పంచ్ రవి పాటిల్, శేఖర్ రాజు ,మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన



▶▶జహీరాబాద్ : జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో వారం రోజుల క్రితం నమోదైన ఓ దాడి కేసుకు సంబంధించి నిందితుల రిమండ్ లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు

**జహీరాబాద్ నేటి ధాత్రి:** జహీరాబాద్ :రూరల్ పోలీస్ స్టేషన్ లోవారం రోజుల క్రితం నమోదైన ఓ దాడి కేసుకు సంబంధించి నిందితుల రిమండ్ లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. పోలీస్ అధికారులు కల్పించుకొని సత్వరమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల అనంతరం ఓ వర్గం వ్యక్తులు మరో వర్గానికి చెందిన వారిపై దాడి చేసారు. ఈ దాడుల నేపథ్యంలో నిందితుల రిమాండ్ పట్ల ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంజీ. రాములు, గ్రామస్తులు, నిందితులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆందోళనకు దిగారు. దీంతో డీఎస్పీ సైదా సీఐ శివలింగం, పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ నిందితులపై చట్టపరమైన చర్యలు తప్పవని సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

# మున్సిపల్ ఎన్నికలకు కసరత్తు

▶▶జహీరాబాద్లో ఆరు గ్రామాలు విలీనం ఎరిగిన వార్డుల సంఖ్య




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరి ధిలో అభివృద్ధి కుంటుపడి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. జహీరాబాద్ మున్సిపాలి టీలో 2019లో ఎన్నికలు జరిగిన ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. దీంతోపాటు మున్సిపల్ పరిధిలో చుట్టూ ఉన్న గ్రామాలు అల్లిపూర్, పస్తాపూర్, తమ్మడపల్లి, చిన్న హైదరాబాద్, హౌతి (కే) గ్రామాలను కలుపుతూ మేజర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు పెద్ద మున్సి పాలిటీగా ఏర్పడి నిధులు ఎక్కువగా వస్తాయని ఆశపడ్డప్పటికీ నిధులు రాకపోవడమే కాకుండా ఎన్నికలు నిర్వహించకపోవడం ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు లేకపోవడంతో అభి వృద్ధి పడకేసింది. గతంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా ప్రస్తుతం 37 వార్డులుగా ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ కూడా తయారు చేశారు. ఇందులో 39వేల 352 మంది పురుష ఓటర్లు ఉండగా 39వేల 467 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సజావుగా జరిగి మున్సిపల్ కౌన్సిలర్ గా, చైర్మన్ గా ఎన్నికైన నాటి నుంచి అభివృద్ధి పనులు సాగుతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఒక బస్తా యూరియా కోసం రైతుల అగచాట్లు

▶▶రైతులకు సరిపడా యూరియా అందించాలి

▶▶యూరియా బస్తా కోసం క్యూ లైన్లో కార్పొరేటర్

▶▶ప్రభుత్వం మేల్కొని రైతులను ఆదుకోవాలి

▶▶సుంకరి మనిషా శివకుమార్ 16వ డివిజన్ కార్పొరేటర్



**కాశిబుగ్గ , నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఒక్క యూరియా బస్తా కోసం తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటువంటి దుస్థితిని నిరసిస్తూ స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ స్వయంగా క్యూ లైన్లో నిలబడి రైతుల కష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

▶▶**ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.......** ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతుల సమస్యలను సీరియస్గా పరిగణలోకి తీసుకొని, రైతులకు సరిపడా యూరియా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ఎప్పుడూ లేని యూరియా కొరత సమస్య, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. ముందస్తుగా అవసరాలను అంచనా వేసి యూరియా నిల్వలు సిద్ధం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వ్యవసాయ కాలానికి ముందే ప్రణాళికలు రూపొందించి, యూరియా సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం,నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి,ముందస్తుగా యూరియా నిల్వలను ఏర్పాటు చేసి,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా యూరియా అందించాలని కార్పొరేటర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఇక ముందు గ్రామానికి రావాల్సిన యూరియా లోడ్ వంచనగిరి నుండి కాకుండా ధర్మారం లోనే పంచే ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

# ప్రతి చిన్నారికి నోటి ఆరోగ్యం

▶▶రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలో అవగాహన కార్యక్రమం



**రాయపర్తి,నేటిధాత్రి:** రాయపర్తి.వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ (టి డి ఎస్ ఏ) ఆధ్వర్యంలో ప్రాజెక్ట్4 లో భాగంగా ప్రతి చిన్నారికి నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్ ఫర్ ఎవరీ చైల్డ్) అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. ఆశిష్ రామడుగు సమర్థవంతంగా సమన్వయం చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల




విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు (ఓరల్ చెకప్) నిర్వహించారు. అలాగే చిన్నారులకు నోటి ఆరోగ్యం ప్రాముఖ్యత, దంతాల సంరక్షణ విధానాలు, చెడు నోటి అలవాట్ల ప్రభావం, సరైన బ్రషింగ్ పద్ధతుల వంటి అంశాలపై సులభంగా అర్థమయ్యే విధంగా వివరణతో పాటు ప్రాక్టికల్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో నోటి ఆరోగ్యం పట్ల చైతన్యం పెంచడంలో ఎంతో ఉపయోగపడిందని పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వనపర్తి సిపిఐ సీనియర్ నేత నాగన్న మృతి శ్రద్ధాంజలి ఘటించిన జర్నలిస్టులు



**వనపర్తి ,నేటిదాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా సిపిఐ సీనియర్ నేత బొలమోని నాగన్న సాక్షి దినపత్రిక జిల్లా రమేష్ తండ్రి రాత్రి మృతి చెందారు .అనారోగ్య సమస్యతో ఉన్న హైదరాబాదులో చికిత్స చేయించామని రమేష్ కన్నీటి పర్యంతమయ్యాడు వనపర్తి విలేకరులు ఉషన్న ఓంకార్ నరసింహారెడ్డి పోతుల రాము జగత్ పల్లి శ్రీనివాసులు బక్షి శ్రీధర్ రావు మెట్రో ఆలుగడ్డ గోవర్ధన్ సాక్షి టౌన్ రాజు జ్ఞానేశ్వర్ జాన్ కేతేపల్లి గోపి సుంకరి రమేష్ నగేష్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు మృతుడు నాగన్న కుటుంబ సభ్యులను పరామర్శించి విలేకరి రమేష్ ను ఓదార్చారు

# రైతులకు యూరియా పంపిణీ

▶▶యూరియా పై అపోహలు నమ్మొద్దు

▶▶ఎంఏఓ. సోమలింగారెడ్డి



**నిజాంపేట, నేటిధాత్రి:** యూరియా విషయంలో రైతులు ఎలాంటి అపోహాలకు లోను కావద్దని తగినంత యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి సోమవారం రెడ్డి అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం (FPO) పరిధిలోని నందగోకుల్ రైతులకు యూరియాను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు మూడు కౌంటర్ల ద్వారా ఆధార్, పట్టా పాస్ బుక్ సంబంధిత ధ్రువపత్రలను తీసుకొని 560 బస్తాలను అందివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాను ప్రసాద్ రెడ్డి, పాతూరి బాల్రెడ్డి, సీఈఓ సురేష్, ఏఈఓ శ్రీలత, ఉపసర్పంచ్ మ్యాదరి కుమార్ తదితరులు ఉన్నారు

# ఆర్థిక సహాయం అందించిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ, “మహిళలను సాధికారపరచడం మా ప్రాధాన్యత”, వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడం మరియు అమ్మాయిల సంక్షేమాన్ని ప్రోత్సహించడం ఈ ఆర్థిక సహాయం లక్ష్యం అని కుటుంబీకులతో చెప్పడం జరిగింది.

# ఘనంగా జరుపుకున్న డిసిసి ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ నేటి ధాత్రి:** ఉపాధ్యక్షులుడసోదరుడు మహమ్మద్ ముల్తానీ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాచనూర్ గ్రామ స్థానిక వద్ద స్టేజీ ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి, బారి గజ మాలను మహమ్మద్ ముల్తానీకు అలంకరించి, ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువా పూలమాలలతో సన్మానించి వేడుకలు ఘనంగా నిర్వహించారపటేల ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రటరీ మహేందర్ పటేల్, అశ్విన్ పటేల్, మొహమ్మద్ ఖదీర్, షేక్ ఖాయుమ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల అందజేసిన

▶▶గొల్ల, కురుమ సంఘం సభ్యులు



**నిజాంపేట,నేటిధాత్రి:** గ్రామానికి గొల్ల కురుమ సంఘం సభ్యులు సీసీ కెమెరా ను అందజేశారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గ్రామానికి చెందిన సంఘం సభ్యులు సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ కు సీసీ కెమెరా ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒక్కో సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దొంగతనాలు, గొడవలు జరిగిన సిసి కెమెరా ఆధారంగా పసిగట్టవచ్చన్నారు. అలాగే మిగతా సంఘాలు కూడా ముందుకు వచ్చి సహాయ పడవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సభ్యులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్



**నిజాంపేట, నేటిధాత్రి:** మండల కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం బండారి రాజయ్య (80)అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ సర్పంచ్ చల్మెటి నరేందర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు దశదినకర్మ నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, పప్పుల సిద్ధరాంరెడ్డి, ఆముద రాజు, కొమ్మాట సుధాకర్, తాడెం మల్లేశం, తాళ్లపల్లి కిషోర్, బండారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణం భరత్ నగర్ పాస్టర్స్ కాలనిలో ఈ రోజు జరిగిన పాత్రికేయులు కె.నవీన్ కుమార్ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలోబి. సామెల్,యస్. గోపాల్, చెంగల్ జైపాల్,బి.విఠల్,యస్.వెంకట్, వి.శేఖర్,తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికకి ఘన సన్మానం



**లక్సెట్టిపేట, నేటిధాత్రి:** లక్సెట్టిపేట మండలం బలరావుపేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి, ఇటీవల స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఇండ్ల మల్లేశంని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి యశోదర ముఖ్య అతిథిగా హాజరై, మల్లేశం పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల అభ్యుదయానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మల్లేశం ఉపాధ్యాయుడిగా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంచడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. అంజయ్య, ఉపాధ్యాయులు ఎస్. సత్తయ్య, కాంప్లెక్స్ సీఆర్పీ ప్రణీత్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని మల్లేశంని అభినందించారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** రోడ్డు భద్రతా మాసంలో భాగంగా, కోహీర్ మండలం దిగ్వాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ( జడ్. పి. హెచ్. ఎస్ ) రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమాద కారణాలు, ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతలను జహీరాబాద్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య గారు, డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**నర్సంపేట, నేటిధాత్రి:** బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ద స్కూల్ ,బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ .రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె మహిళల విద్యకోసం ఎనలేని కృషి చేసారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జయంతిని మహిళా టీచర్స్ డే గా నిర్వహించడం చాలా గొప్పన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజ, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆర్.జ్యోతి గౌడ్,జి. భవాని,ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దానం పట్ల అడుగుతే అక్రమ అరెస్టులా




**నర్సంపేట, నేటిధాత్రి:** ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడుగుతే అరెస్టు చేస్తారా అని బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు ఆరోపించారు. మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఆటో డ్రైవర్ కి నెలకు జీవన భృతి కింద ఇస్తామన్న ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శాంతియుతంగా వెళ్తున్న కార్మికులను నవతెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు పెండం వెంకటేశ్వర్లు, గణేష్, నరసయ్యలను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఆర్థిక ఇబ్బందులకు గురై రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్ గ్రేసియ చెల్లించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటోడ్రైవర్లకి జీవన భృతి కింద నెలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్లకి రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి తద్వారా అర్హులైన కార్మికులకి సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని కోరారు.

# గరుడ టూ వీలర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ మరియు హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన....

▶▶ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి గరుడ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుల విన్నపం మేరకు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలనే ఉద్దేశంతో బాలాజీ కాలనీ కూడలి వద్ద ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన ర్యాలీ"లి ని ఆయన పోలీసు అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ప్రాణ రక్షణకు హెల్మెట్ ఒక కవచంలా పనిచేస్తుందని, కుటుంబ సభ్యుల క్షేమం కోరి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. గరుడ టూ వీలర్ అసోసియేషన్ సభ్యులు కేవలం వృత్తికే పరిమితం కాకుండా,ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో గుండా సాగిన ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది,మెకానిక్ సోదరులు హెల్మెట్లు ధరించి, భద్రతా నిబంధనలపై ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకముందు బాలాజీ కాలనీ కూడలి వద్దకు చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అసోసియేషన్ సభ్యులు దుశ్శాలువతో సత్కరించి, క్యాలెండర్ ప్రతిని అందించారు. ఈ కార్యక్రమంలో గరుడ టూ వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, పోలీస్ అధికారులు ఇతర కార్యవర్గ సభ్యులు మరియు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు

# సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే...

▶▶ సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలోనగర మేయర్ డాక్టర్ శిరీష.



**తిరుపతి, నేటిధాత్రి:** భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే గారని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ...సంఘసంస్కర్త పోరాటయోధురాలు. వర్తమాన కాలంలో కూడా మహిళల అభివృద్ధికి అనేక ఆటంకాలు చూస్తున్నాము. అలాంటిది దాదాపు 200 సంవత్సరాల క్రితం మహారాష్ట్ర లాంటి ఆధిపత్య వర్గాల పెత్తనం ఉన్న రోజులలో జన్మించిన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించడమే కాకుండా తాను నమ్మిన ఆశయాల సాధన కోసం భర్తతో కలిసి పోరాటం చేశారు. ఉపాధ్యాయులే కాకుండా వారు రచయిత్రికూడా. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిc చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారు. చాలామందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. అందుకే ఆమె మనందరికి స్ఫూర్తి ప్రదాత

▶▶ **మహిళా విద్యాలయాల మధ్య తొలి మహిళ ఉపాధ్యాయురాలు విగ్రహం సముచితం...** సామాజిక మార్పు కోసం ప్రయత్నిస్తున్న పెద్దల కృషి పలితంగా నేడు మహిళాయూనివర్సిటి సమీపంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహం ప్రారంభం అవుతుండటం సంతోషించ దగ్గ విషయం మాత్రమే కాదు సముచితమైనది కూడా... ఎందుకంటే సావిత్రీబాయి పూలే మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సంఘసంస్కర్త భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు. మహిళా యూనివర్సిటీ ఒక వైపు ఎస్ పి డబ్యూ.డిగ్రీ, జూనియర్ మరియు పాలటెక్నికల్ కళాశాలలు మధ్య విగ్రహం ఏర్పాటు చేశారు. వేలాది మంది విద్యార్థినులు విద్యనభ్యసించి అటు వైపుగా సంచరించే ప్రాంతంలో సావిత్రిబాయి పూలే గారి విగ్రహం ఉంటే మొత్తం మహిళలకు సూర్తేని ఇస్తుంది. సావిత్రిబాయి పూలే విద్య ద్వారానే మహిళా సాధికారిత వస్తుంది అని నమ్మడమే కాదు తొలి పాఠశాలను ప్రారంభించారు. ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థి కళాశాలలో చదువుకుని పూలే గారి విగ్రహాన్ని చూస్తే తమ కర్తవ్యం గుర్తుకు తెచ్చుకుంటారు. తాము అభివృద్ధి చెందటంతో పాటు తోటి మహిళా చైతన్యానికి ప్రయత్నం చేయాలి అందుకు ప్రేరణగా సావిత్రిబాయి పూలే విగ్రహం దోహదపడుతుందని నేను విశ్వసిస్తున్నాను...

▶▶ **పూలే ఆలోచనలే జగన్ గారి పాలనా ప్రాధాన్యతలు...** మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సావిత్రిబాయి పూలే గారి ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేసింది. ఆర్థిక స్వతంత్ర్యం ఆడబిడ్డకు అవసరం అని గుర్తించి అమ్మవడి పథకం, 32 లక్షల ఇళ్లస్థలాలు రాష్ట్రంలో మంజులు చేస్తే వాటిని మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. ఆడబిడ్డల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేశారు. రాజకీయ పదవులలో 50 శాతం తగ్గకుండా బలహీన వర్గాలు , మహిళలలను నియమించారు. జగన్ మోహన్ రెడ్డి గారు ప్రారంభించిన ప్రతి పథకం మహిళ కేంద్రంగా ఉండే విధంగా ఆలోచనలు చేసి అమలు చేశారు.. వారి రాజకీయ సంకల్పం వల్ల అనేక మంది రాజకీయ పదవులలో రాణిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి గారి రాజకీయ సంకల్పానికి నేను ఒక ఉదాహరణ కావడం నాకు లభించిన గౌరవం...సంఘసంస్కర్త స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన డాక్టర్ శిరీష వారి స్ఫూర్తితో బలహీన వర్గాల మరియు మహిళల అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు తిరుపతి తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,తదితరులు ప్రజాప్రతినిధులు , సీనియర్ నాయకులు, బీసీ సంఘర్షణ సమితి నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ మరియు షూస్ పంపిణీ



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల దేవరంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన చాకలి శేఖర్ విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్ మరియు బూట్లు పంపిణీ చేశారు అదేవిధంగా పాఠశాల నోపాయం విద్యార్థులకు బెల్టు ఐడి కార్డులు కచ్చితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నూతన సర్పంచ్ రవికుమార్ మండల విద్యాధికారి శ్రీనివాస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆంజనేయులు సిఆర్పి రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,

# వనపర్తి లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిజెపి నేతలు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో 33 వ వార్డు శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి మార్నింగ్ వాకింగ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలు అమలు అబివృద్ధి గురించి పట్టణ బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ బచ్చు రాం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల సుమిత్రమ్మ ప్రజలకు తెలుపుతున్నామని తెలిపేరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని వారుపేర్కొన్నారు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితరేషన్ ప్రధాన మంత్రి ఆవాస్ యువజన ద్వారా నాలుగు కోట్లపైగా ఇళ్ల నిర్మాణం గ్రామీణ కుటుంబాలకు హర్ ఘర్ జెల్ యోజన ద్వారా నల్ల కనెక్షన్లు సురక్ష బీమా ద్వారా బీమా ముద్ర రుణ సదుపాయం అదేవిధంగా ప్రధానమంత్రి స్వనిది ద్వారా వీధి వ్యాపారులకు పూచికత్తు లేని రుణాలు రైతులకు ఫసల్ బీమా యోజన బీమా క్లైముల పరిష్కారం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు మద్దతు ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన వారికి దానికి వార్షిక ఐదు లక్షల ఉచిత వైద్యం పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా 300 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌభాగ్య యోజా న ద్వారా విద్యుద్దీకరణ ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ చేశారని వారు ప్రజలకు వివరించారు వార్డు ల పర్యటనలో బిజెపి రాష్ట్ర నేత అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ బచ్చురాం కూన శ్రీకాంత్ పట్టణ బిజెపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారని బచ్చు రాం తెలిపారు

# ర్ మ్ పి డాక్టర్ దాతృత్వం, 30వ సారి రక్తదానం.



**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండలం మరిగడ్డ గ్రామానికి చెందిన వనపర్తి సతీష్ (R. M. P) అత్యవసర సమయంలో 30వ సారి రక్తదానం చేశాడు. కనగర్తి గ్రామానికి చెందిన బాలలక్ష్మీకి అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నందువలన డాక్టర్ ఆనంద్ రెడ్డి హాస్పిటల్ లో B poistive blood ని డొనేట్ చేయడం జరిగింది. ఇన్నిసార్లు రక్తదానం చేసిన వనపర్తి సతీష్ ని గ్రామస్తులు అభినందించారు. అలాగే వనపర్తి సతీష్ మాట్లాడుతూ రక్తదానం అనేది అందరూ చేయాలని రక్తదానం చేయడం వల్ల ఇతర ప్రాణాలను కాపాడుతామని తెలియజేశారు.

# సిపిఐ నేత నాగన్న మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిపిఐ నేతలు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సిపిఐ అనారోగ్యంతో మృతి పట్ల వనపర్తి పట్టణం సిపిఐ కార్యదర్శి రమేష్ కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ చిలుక భాగస్వామి ఘటించారు రిటైర్డ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ భగవంత గౌడ్ బోలమోని నరసింహ బిజెపి నేతలు నారాయణ బచ్చురాం తదితరులు నాగన్న మృతిపైదిగ్గ్రాంతి వ్యక్తం చేశారు

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ




**నెక్కొండ, నేటిధాత్రి:** స్వయం ఉపాధికి అవకాశంమహిళల స్వయం ఉపాధి సాధికారతే లక్ష్యంగా ఉచిత కుట్టు (టైలరింగ్) శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులలో ఒకరైన కిషోర్ తెలిపారు. కుట్టుపనిపై ఆసక్తి ఉన్న మహిళలకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ఈ శిక్షణకు 19 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులు. శిక్షణ కాలంలోశిక్షణ, భోజనం, వసతి పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారుఈ కార్యక్రమాన్ని ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్బిఐ ఆర్ఎస్ ఈటిఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఇది దోహదపడనుందని పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళలు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 97040 56522, 98493 07873 నంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ: 05-01-2026మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ ప్రాంత ప్రజలను కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోవెలిసినటువంటి స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమాన్.శ్రీనమిలికొండ రమణాచారి స్వామి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అధ్యక్షులుగా బండి చైతన్య అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయగా పాలకవర్గంచే రమణ చారి ప్రమాణ స్వీకారం చేయించి దేవాలయానికి సంబంధించి నూతన కమిటీ గురించి ఇదివరకు చేసిన కమిటీ గురించి ప్రజలకు వివరిస్తూ కొన్ని సలహాలు సూచనలు చేశారు గ్రామంలో పార్టీలకతీతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అలాగే పాలకవర్గ సభ్యులుగా చేయడం అంటే ఎన్నో జన్మల పుణ్యమని అలాంటి సేవ చేయడం మన అదృష్టంగా భావించి స్వామి వారి సేవలో నిమగ్నం కావాలని తెలియజేస్తూ ఇకముందు కూడా యాదగిరిగుట్ట నరసింహస్వామి కళితంగా మన నరసింహ స్వామిని అభివృద్ధి చేస్తూ ప్రతిరోజు ఆ స్వామి వారి సేవలో ఉండే విధంగా కార్యక్రమాలు చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని దేవాలయంలో పనిచేసే అర్చకులకు విశ్రాంతి తీసుకొనడం వసతి గృహాలు ఏర్పాట్లు చేయాలని దేవాలయ పరిసరాలలో చుట్టుపక్కల సిసి రోడ్డు నిర్మాణంతోపాటు గిరి ప్రదక్షిణ చేసే విధంగా సౌకర్యాలు కల్పించాలని. ఆలయ అభివృద్ధి కొరకు ఏ పార్టీ వారైనా ఎవరైనా వారి వారి నాయకుల ద్వారా నిధులు సమకూర్చి అభివృద్ధిలో ముందు ఉండాలని తెలియజేస్తూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో జనాలు విచ్చేస్తున్నారని భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చిన్న చిన్న కాటేజీలు నిర్మించాలనిఈ సందర్భంగా తెలియజేస్తూ మన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధికి కమిటీ అధ్యక్షులుగానియమించబడిన బండి బండి చైతన్య తన ఎల్.ఎల్.బి చదువుకొని వృత్తిరీత్యా వ్యాపారం చేస్తూ ఉన్నాడని ఇలాంటి వ్యక్తి మన ఆలయ అభివృద్ధి కొరకు అధ్యక్షులుగా నియమించబడగా వారి భాగ్య స్వాములు కూడా ఎంతోగొప్పగా చదువుకొని విజ్ఞాన వంతులరాలిగా తన భర్త దేవస్థాం అధ్యక్షుడిగా నియమించి ఆలయ అభివృద్ధిలో భాగంగా తను కూడా ఆయన వెంట ఉండి అభివృద్ధి చేయాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని భగవంతునికి సేవ చేయడం మన పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఎన్నో జన్మల పుణ్యం చేసిన ఇలాంటి అరుదైన గౌరవం దక్కడని అందుకు అనుగుణంగా బండి చైతన్యకు ఈ అవకాశం దక్కడం తమ చేసుకున్న అదృష్టంగా భావించాలని అలాగే గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా శ్రీ మాన్ శ్రీ నమిలికొండ రమణ చారి స్వామి వారి చేతుల మీదుగా ఆలయ కమిటీ రమణ చారి ప్రమాణస్వీకారం చేయించారుఆలయ కమిటీ అధ్యక్షులుగా బండి చైతన్య. ప్రధాన కార్యదర్శిగాగాజుల ఆనందం.ఉపాధ్యక్షులుగా ఎగుమామిడి వెంకటరమణారెడ్డి. కోడిరామేష్,ఐత్తినిమల్లేశం. సామల గణేష్, కోశాధికారిగా సుద్దాల కరా కర్. ఆసాని లక్ష్మారెడ్డి. సంయుక్త కార్యదర్శిగా. మచ్చ విజయ్ జగత్. సంస్కృతిక కార్యదర్శిగా.పడిగలరాజు. జూకంటి శివశంకర్ ప్రచార కార్యదర్శులుగా. చేన్నమనేని ప్రశాంత్. ఎడమల శ్రీధర్ రెడ్డి. కార్యవర్గ సభ్యులుగా. ఎడమల బాల్‌రెడ్డి. రంగు అంజయ్య. అంజనేయులు. జిందం సంతోష్, దొండది రమేష్, పరికిపండ్ల రమేష్, విశ్వనాథుల రమేష్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్. మాజీ పాలకవర్గ బృందం. గ్రామ ప్రజలు రాజకీయ పార్టీల కత్తితంగా పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తద్వారా భక్తులకు ప్రజలకు పాలకవర్గానికి మధ్యాహ్నం భోజన సదుపాయాలు కల్పించిన ఆలయ కమిటీ భాగ్యస్వామ్యం. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ సుఖంగా ఉండాలని ఈరోజు ప్రమాణస్వీక కార్యక్రమంలో స్వామివారిని ప్రార్థించడం వేడుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు

# సర్పంచ్,ఉప సర్పంచ్ లను శాలువాతో సత్కరించిన నాగుర్ల



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలో నూతనంగా ఎన్నికైన ఆరెకుల ముద్దు బిడ్డలు నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు,వరికోల్ గ్రామ ఉప సర్పంచ్ మూర్తాల భుజంగరావు లకు హనుమకొండ లోని భవాని నగర్ లో ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేయడం జరిగింది.అనంతరం నూతన సర్పంచ్ మలహాల్ రావు, ఉపసర్పంచ్ భుజంగరావు లను శాలువాతో సత్కరించి నాగుర్ల వెంకన్న శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకేటి నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు నడికూడ ఆరెకుల యువ నాయకులు మోకిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలికి సన్మానం




**అయినవోలు, నేటిధాత్రి:** సావిత్రిబాయి పూలే జయంతి మరియు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐనవోలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐనవోలు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన ఆమె ఆలోచనలు నేటికీ మహిళలకు, ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తున్నాయన్నారు. సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయులు పోషిస్తున్న కీలక పాత్ర అమూల్యమైందని పేర్కొంటూ వారి త్యాగం, సేవాభావాన్ని ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, ఉపసర్పంచ్ అడ్డగూడి సతీష్, వార్డు సభ్యులు దూపెల్లి రాజు, సుజాత కుమార్, నాగలక్ష్మి అశోక్, సరిత జాన్సన్, కొత్తూరి రాజు, పురుషోత్తం, చందు, ప్రవీణ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కేసముద్రం, నేటిధాత్రి:** పీఆర్టీయు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని కోరారు.ఇప్పటికే చాలా కాలయాపన జరిగిందని, పీఆర్సీ సమయం దాటి రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని, ఇప్పటివరకు రావాల్సిన 5 డిఏ లను వెంటనే ప్రకటించాలని గోపాల శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం సత్వరమే నిర?యం తీసుకోవాల్సిన అవసరం ఉందని,పెండింగ్ బిల్లులు, పీఆర్సీ ,ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా యింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్, హరినాథ్, గోపాల్, రాహుల్ కుమార్, హరి సింగ్, సత్యనారా యణ,రఫీ భాష, శోభ, పద్మశ్రీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సఫియ సుల్తానా



**జహీరాబాద్, నేటిధాత్రి:** భారతదేశ మహిళా విద్య చరిత్రలో స్వరా?క్షరాలతో లిఖించబడిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జయంతి ని పురస్కరించుకొని,గత సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.ఈ సంవత్సరం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు,ప్రతి జిల్లాలో 10 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దాంట్లో భాగంగా, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో,జిల్లాలోని 10 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,డిఇఓ వెంకటేశ్వర్లు ,నిర్మల జగ్గారెడ్డి మరియు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా,ఎం పి పి ఎస్ రెజింతల్, న్యాల్కల్ మండల ప్రధానోపాధ్యాయులు సఫియ సుల్తానా తమ విద్యా సేవలకు గాను,జిల్లా కలెక్టర్ డిఇఓ నిర్మల జగ్గారెడ్డి మరియు వివిధ సంఘాల నాయకుల చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే పెద్దిని విమర్శించే స్థాయా మీదీ..

- నర్సంపేటను అభివృద్ధి చేసింది పెద్ది సుదర్శన్ రెడ్డి
- నియోజకవర్గలో విధ్వంసం సృష్టించిన కాంగ్రెస్ నాయకులు
- విద్య ,వైద్య,సాగు,త్రాగు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన పెద్ది



**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాలలోనే నర్సంపేట నియోజకవర్గలో విధ్వంసం సృష్టించి ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని టిఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ఎంపీపీ, మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆసాధనకై అనేక ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో నర్సంపేట శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.నిరంతరం నియోజకవర్గ అభివృద్ధినీ ఆకాంక్షించే వ్యక్తి పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఖబర్దార్ అంటే..సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో తెలపాలన్నారు.పాకాల సరస్సు, రంగయచెరువు, మాదన్నపేట చెరువులకు గోదావరి జలాలను తీసుకొొచ్చి ఎన్నో దశాబ్దాల నాటి కలను సహకారం చేసిన జలసాధకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.నర్సంపేట పట్టణ అభివృద్ధికై రూ. 42 కోట్ల టియుఎఫ్ఐయు డబ్ల్యూ నిధులు తెచ్చి పట్టణ అభివృద్ధికై పట్టం కట్టారని తెలిపారు.నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల, జిల్లా ఆస్పత్రిని తీసుకొొచ్చి నియోజకవర్గాన్ని విద్యా,వైద్య హబ్ గా తీర్చిదిద్దిన ఘనుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కొరియాడారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 10 కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ పనులు,9 కిలోమీటర్ల మేర అంతర్గత బిటి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.నర్సంపేట పట్టణానికి పాకాల ఆడిటోరియం,మోడల్ వెజిటేబుల్ మార్కెట్,మినీ స్టేడియం,పట్టణ పకృతి వనం,పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకుల నిర్మించారని తెలిపారు.ఖానాపురం మండలంలో గల అశోక్ నగర్ గ్రామానికి సైనిక్ స్కూల్ తెచ్చిన ఘనత పెద్దిదే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గానికి నయా పైసా కూడా తీసుకురాని మీరు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గం లో ఆ పార్టీ నాయకులు చేస్తున్న అభివృద్ధి పనులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులే అని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాన్ని చూసి ఓర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఫ్రస్టేషన్ తో మాట్లాడుతున్నారని చెప్పారు.శాసనసభ ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకుల్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తే ప్రజలే తరిమి కొడతారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్,పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ నాగిశెట్టి ప్రసాద్,దేవోజు సదానందం,రాయిడి దుష్యంత్ రెడ్డి, పెండం వెంకటేశ్వర్లు, పుల్లూరు స్వామి,వార్డు అధ్యక్షులు రావుల సతీష్,బీరం నాగిరెడ్డి,సంపంగి సాలయ్య, ఐలోని శ్రీనివాస్, నాయిని వేణు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పల సుదర్శన్,రాంప్రసాద్,కడారి కుమారస్వామి, మద్దెల సాంబయ్య,మంద ప్రసాద్, ఆంబోతు రాజు,తోటకూరి సదానందం, గిరగాని సాంబయ్య, పైసా ప్రవీణ్,ముచిక రాజు,బుస రాజు ,చేరాల గోవర్ధన్, గోనెల కరుణాకర్, మాదాసి శ్రీనివాస్, మాదాసి ప్రవీణ్, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిషా?తులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని,మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు.మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**నిజాంపేట, నేటిధాత్రి:** మండలం కేంద్రంలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో మహాత్మ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యా యులు మాట్లాడుతూ ఆమె యొక్క గొప్పతనాన్ని సమాజానికి ఆమె చేసిన కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సావిత్రిబాయి పూలే గొప్పదనాన్ని పొగుడుతో ఉపదేశించారు ఈ సందర్భంగా పాఠశాలను మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు మన్మధ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లం, రాజశేఖర్ , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు


# జహీరాబాద్ లో వేగం పెంచిన నిమ్జ్ పనులు




**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణలోని జహీరాబాద్ నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్) ప్రాజెక్ట్ ఒక భారీ పారిశ్రామిక కేంద్రంగా ఉంది, ఇది హైదరాబాద్-నాగ్‌పూర్ కారిడార్‌లో భాగంగా ఒక ప్రధాన తయారీ శక్తి కేంద్రంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది 12,000 ఎకరాలకు పైగా సమగ్ర మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం మరియు లాజిస్టిక్‌లను కలిగి ఉంది, హ్యుందాయ్ వంటి ప్రధాన కంపెనీలను ఆకర్షిస్తుంది, క్రమబద్ధీకరించబడిన ఆమోదాలతో ప్రపంచ పోటీతత్వాన్ని పెంచడం మరియు గణనీయమైన ఉపాధిని సృష్టించడంపై దృష్టి పెట్టింది. నిమ్జ్ జహీరాబాద్ యొక్క ముఖ్య అంశాలు:స్కేల్ విజన్: 12,000 ఎకరాలకు పైగా విస్తీర?ంలో, 2 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా రూపొందించబడిన విస్తారమైన ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్.వ్యూహాత్మక స్థానం:హైదరాబాద్–నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఉంచబడింది , కనెక్టివిటీని నిర్ధారిస్తుంది మరియు వృద్ధిని సులభతరం చేస్తుంది.మౌలిక సదుపాయాలు: ప్లగ్–అండ్–ప్లే సౌకర్యాలు, విశాలమైన రోడ్లు, యుటిలిటీలు మరియు అంకితమైన విద్యుత్ నీటి చికిత్స ( ఎస్ టి పి / సి ఈ టి పి )తో సహా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తుంది.కీలక పరిశ్రమలు: ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ తయారీ ( ఈ ఎస్ డి ఎం ), ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్ మరియు ఆటోమోటివ్ వంటి రంగాలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రభుత్వ మద్దతు: ఆవిష్కరణ మరియు ప్రపంచ పోటీతత్వాన్ని పెంచడానికి అంతర్జాతీయ పేటెంట్ దాఖలుకు 50% సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది.అభివృద్ధి స్థితి: భూసేకరణ జరుగుతోంది, మౌలిక సదుపాయాల అభివృద్ధి పురోగతిలో ఉంది మరియు హ్యుందాయ్ వంటి ప్రధాన ఆటగాళ్ళు ఇప్పటికే భూమిని సేకరించారు.స్మార్ట్ సిటీ ఎలిమెంట్స్: కార్మికులకు మెరుగైన జీవన నాణ్యత కోసం ఇంటిగ్రేటెడ్ లివింగ్ మరియు వర్కింగ్ స్పేస్‌లతో కూడిన ఆధునిక స్మార్ట్ సిటీగా ఊహించబడింది. ఇది ఎందుకు ముఖ్యం:ఆర్థిక వృద్ధి: జహీరాబాద్‌ను భారతదేశానికి ఒక ముఖ్యమైన ఆర్థిక మరియు తయారీ కేంద్రంగా నిలిపింది.పెట్టుబడి కేంద్రం: తయారీ రంగంలో గణనీయమైన దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తుంది.ఉపాధి కల్పన: ఈ ప్రాంతానికి అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది.సారాంశంలో, జహీరాబాద్ నిమ్జ్ అనేది స్వయం నిరంతర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఒక సమగ్ర ప్రణాళిక, ఇది భారతదేశ తయారీ రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత పోటీతత్వంతో తయారు చేస్తుంది.

# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు

- పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, నేటిధాత్రి:** భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని,ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రతి పౌర?మికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని,జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం




- జెండా ఊపి జీపుజాతను ప్రారంభించిన పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల, నేటిధాత్రి:** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కంభం పట్టణంలో ఈ నెల 18వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని 3,4 తేదీలలో నియోజకవర్గంలోని సిపిఐ ఆధ్వర్యంలో జీపు ప్రచార జాత సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు,నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తాలో జీపు జాతను సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఊపి ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ దేశంలో భారత గడ్డపై సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల సుదీరకాలం అనేక పోరాటాలు ఎన్నో ఉద్యమాలు ఎన్నో త్యాగాలు చేసిందని, ఎంతోమంది బలిదానాలు చేసిన పార్టీ ఎర్రజెండా అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికుల కోసం కర్షకుల కోసం ఎండిన డొక్కల కోసం రైతాంగం కోసం కార్మికుల హక్కుల కోసం సామాజిక న్యాయం సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన జెండా ఎర్రజెండా అని కొనియాడారు. పార్టీలు వస్తుంటాయి పోతుంటాయి అధికారం ఉన్న అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన పార్టీ అన్ని అన్నారు. జీపు జాత చేవెళ్ల నియోజవర్గం అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఈనెల 18న జరిగే ఖమ్మంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాల నుంచి కమ్యూనిస్టు శాఖల నుంచి కార్యకర్తలు కార్మికులు కర్షకులు రైతులు శ్రేయోభిలాషులు వామపక్ష భావాల గల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని, 5 లక్షల మందితో జరిగే మాసభకు దేశ నలుమూలల నుండే కాకుండా 42 దేశాల సార్థక ప్రతినిధులు పాల్గొన నున్నారని తెలిపారు.ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, అంతారం వార్డ్ నెంబర్ జయమ్మ, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏం సుధాకర్ గౌడ్,ఒగ్గు సత్యనారాయణ, సాయిలు పోచయ్య, శ్రీను,మహేందర్ పెంటయ్య,లలిత, యాదమ్మ భాగ్యమ్మ,సీనియర్ నాయకులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపీని కమ్మేసిన పొగ మంచు



**రామక ృషాపూర్, నేటిధాత్రి:** రామక ృషాపూర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలను దట్టమైన పొగ మంచు శనివారం కమ్మిసింది.. తెల్లవారుజామునే విధులకు వెళ్లే సింగరేణి కార్మికులు, వాహనదారులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఉదయం సమయంలోనే వాహనాలకు లైట్ లు వేసుకుని ప్రయాణం సాగించారు. రాత్రి ఉషో?గ్రతలు ఘనంగా పడిపోవడంతో ప్రజలు గజగజా వణుకుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో జనజీవనం స్తంభించింది. రానున్న వారం రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని, ఉదయం వేళలో, రాత్రి వేళలో జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంది.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**▸▸జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శివశంకర్ గౌడ్**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ శ్రీమతి సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగానిర్వహించడం జరిగింది బత్తిని శివశంకర్ మాట్లాడుతూమహిళలు చదువుకోడానికి వీలు లేని సమయంలో జ్యోతిరావు పూలే మహిళలు చదువుకోవాలని ప్రోత్సహించి అవమానాలకు వివక్షను ఎదుర్కొని మహిళ చైతన్య ధ్యేయంగా భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు దేశానికి ఆదర్శంగా నిలిచారని వారి సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ పోతార్ల మల్లికార్జున్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ పంచాయతీ కార్యదర్శులు ముక్కెర గౌతమి దూడపాక దుర్గయ్య అంకం శ్రీనివాస్ మార్క రమేష్ శ్రీపతి సాంబయ్య అంకం రామ్ రెడ్డి పాల్గొన్నారు

# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలియజేస్తూ స్థానిక మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ 1848 జనవరి .1న. బాలికల పాఠశాలను ప్రారంభించి ఎందరికోఆదర్శప్రాయంగా నిలిచారని.సావిత్రిబాయి తొలి మహిళా ఉపాధ్యాయులుగా పాఠశాలలను ధైర్యంగా నిర్వహించి బాలికల కోసం పాఠశాలను.స్థాపించారని స్వయంగా స్త్రీలనుచైతన్య%శీ% అందించేందుకు మహిళా సేవ మండలని.ప్రారంభించారనీ సావిత్రిబాయి పూలే జీవితంలో ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర స్ఫూర్తి అన్నివర్గాల స్త్రీలు ఓనమాలు .దిద్దలేని .అజ్ఞానం మూఢనమ్మకాలతో. రాజ్యమేలుతున్న అంధకార యుగంలో ఆమె ధైర్య సాహసాలతో.బాలికల పాఠశాలలు.ప్రారంభించారు తన కృషి వల్ల విద్య నేడు ఎందరికో ఆదర్శప్రాయంగా మారిందని. అటువంటి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మా చేతుల మీదుగా జరుపుకోవడం ఆనందంగా ఉందని. ఆమె స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ అభివృద్ధి పథంలో ముందు ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం మహిళ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి సావిత్రి పూలే బాయిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ఇతర కార్యక్రమాలు చేపట్టి ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మండపల్లి గ్రామ సర్పంచి గాధగోని సాగర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అధికారుల



**▸▸అనుమతి లేని ర్యాలీలు నిషేధం**

**▸▸జిల్లా ఎస్పీ సునీతారెడ్డి**


**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లాలో జనవరి 1నుండి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు ర్యాలీలు, బహిరంగ సభలు సమావేశాలు నిర్వహించడంనిషేధం అని తెలిపారు. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి.పోలీసు అధికారుల అనుమతి లేకుండా సభలు సమావేశలు ర్యాలీలు చేపట్టిన వారిప పై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సభలు సమావేశాలు ర్యాలీలు జేరిపే వారు పోలీసు అధికారులకు దరఖాస్తు చేసి అనుమతి పొందలాని కోరారు

# గురు స్వామి బోగోజు నాగేశ్వర చారి జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం శ్రీధర్మశాస్త్ర దేవాలయంలో గురు స్వామి బోగోజు నాగేశ్వర చారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుముడి ధరించి ఆలయానికి వచ్చిన అయ్యప్ప మాలదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పోలేపల్లి యాకూబ్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, పెరుమాండ్ల ఎల్లగౌడ్ పాల్గొన్నారు. అలాగే ఇనుగుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, కేసముద్రం బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా గాంతి వెంకటరెడ్డి, చింతా కరుణాకర్, కొత్తపల్లి శేఖర్, బోగోజు వేణుగోపాలాచారి, గురుస్వామి బానోతు సుమన్, శ్రీను, ఉమేష్, సురేష్ అరుణ్, లకావత్ సందీప్, గూగులోతు హరీష్, సామల సంతోష్, గడిదాస్ నీరజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా కోర్టు ఆవరణలో సావిత్రీబాయి పూలే జయంతి




**హనుమకొండ, నేటిధాత్రి:**

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుహో సావిత్రిబాయి పూలే 195వ జయంతినిహో హనుమకొండ మరియు వరంగల్హో బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో టెన్ కోర్ట్స్ బిల్డింగ్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ బార్ అధ్యక్షులు పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఇట్టి సందర్భంగా పి. సత్యనారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్యాబుద్ధులు నేర్పిన అసలైన చదువుల తల్లి సావిత్రీబాయి ఫులే అని కొనియాడారు, అదేవిధంగా వేల సంవత్సరాల పాటు మన దేశంలో చదువు కొన్ని వర్గాల గుత్తాధి పత్యంలో వుందని, అట్టడుగు వర్గాలకు చదువును దూరం చేసి అణచి వేశారనిహో ఆయన గుర్తు చేశారు. మహాత్మా జ్యోతిరావు ఫులే ఆధునిక సాంఘిక విప్లవోద్యమాన్ని మొదలు పెట్టి, సావిత్రీబాయి కి చదువు నేర్పి, ఆడవాళ్లకు చదువు వద్దనే సంప్రదాయం మీద తిరుగుబాటు చేశారని ఆయన అన్నారు. సావిత్రీబాయి శూద్ర, అతిశూద్ర వర్గాలకు చదువు నేర్పి సమాజ గతిని మార్చిందని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో విద్యా రంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. సమాజంలో అసమానతల మీద పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బార్ అసోషియేషన్ నాయకులు కొత్త రవి, వెంకటేశ్, నిఖిల్, రమేష్ తో పాటు, వరంగల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.జైపాల్, ప్రధాన కార్యదర్శి డి.రమాకాంత్ , మరియు ఇతర కమిటీ సభ్యులు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బి.జయాకర్ మరియు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



**వరంగల్, నేటిధాత్రి:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ నగరంలో, వరంగల్ రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం విస్తృత స్థాయి ర్యాలీ నిర్వహించారు. పోచమ్మమైదానం నుంచి ఎంజీఎం ఆసుపత్రి సర్కిల్ వరకు ఈ రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ కొనసాగింది. వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాల్సిన అవసరంపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ట్రెయినీ మణీషా నెహ్రా పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే వరంగల్ ట్రాఫిక్ సీఐ సుజాతతో పాటు వరంగల్ ఆర్టీఏ అధికారి శోభన్ బాబు పాల్గొని విద్యార్థులను, వాహనదారులను రోడ్డు భద్రతా నియమాలను కట్టుబట్టిగా పాటించాలని కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.

# మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణి



**▸▸ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**

**▸▸ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రజాప్రభుత్వం..**

**▸▸నీలం మధు ముదిరాజ్.. ▸▸చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..**

**పఠాన్‌చేరు, నేటిధాత్రి:** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర 2026 డైరీ ఆవిష్కరణ



**చర్ల, నేటిధాత్రి:** నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఉయిక బాలకృష్ణ ఇంటి వద్ద జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించడం జరిగింది నిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాట నిర్వహించాల్సిన అవసరం ఉందని అందుకు అందరూ సంసిద్ధులుగా ఉండాలని కోరారు నివిద్యావంతులు మేధావులు మౌనంగా ఉండడంవల్ల పేద విద్యార్థులకు పేదలకు అన్యాయం జరుగుతుందని అందువల్ల ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు పెన్షనర్స్ బిల్లులు అలాగే పిఆర్సి డిఏ పెండింగ్ బిల్లులను త్వరతగతిన ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రాంబాబు వి బాలకృష్ణ నిటి జలంధర్ ఎస్ బాలకృష్ణ నియం యడమరాజు వై జయమ్మ జి వసంత పాల్గొన్నారు

# చిన్నచిన్న నిర్లక్ష్య తప్పిదాల ప్రాణాలను కోల్పోతున్నారు



**▸▸జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు**

**▸▸తూంకుంటలో హెల్మెట్ అవగాహన ర్యాలీ**

**మేడ్చల్, నేటిధాత్రి:** చిన్నచిన్న నిర్లక్ష్య తప్పిదాల వల్ల ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంట రాజీవ్ రహదారి పై రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్నచిన్న నిర్లక్ష్య తప్పిదాల వల్ల ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి పౌరుడు బాధ్యతగా అమలు చేయాలని ఆయన సూచించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు హెల్మెట్ ధరించండి ▯ ప్రాణాలు కాపాడుకోండి,నిసెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దు, ట్రాఫిక్ నియమాలు పాటించండి వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ ధోరణిపై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, అల్వాల్ సొసైటీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సాయి తేజ కాలేజీ ఇన్‌చార్జ్ రవి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నే బిక్షపతి, టీఆర్ రవీందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలకూర్తి భాను చందర్, కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ సర్పంచ్ గా గెలవాలని మొక్కుకున్న శ్రీకాంత్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలశీ గాంధీనగర్ గ్రామం లో సర్పంచ్ డాక్టర్ శ్రీ ఇంజపల్లి శ్రీనివాస్ గెలుపు కోసం కర్ణకంటి శ్రీకాంత్ గ్రామ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొడతావని మొక్కుకోవడం జరిగింది. అతని కోరిక ఫలించడంతో ఈ రోజున మన గ్రామ ఆంజనేయ స్వామి వారికి సర్పంచు చేతుల మీదుగా మొక్కు చెల్లించుకోవడం జరిగింది గ్రామ ప్రజలకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,బొచ్చు ప్రమోద్, బెక్కం స్వామి, కర్ణకంటి నీరజ, బెక్కం అహల్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రి బాయి పూలే గారి జయంతి వేడుకలు..



**▸▸మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం..**

**జహీరాబాద్, నేటిధాత్రి:** భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే గారి జయంతి సందర్భంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం గారి కార్యాలయంలో సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా వారి జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా వై.నరోత్తం వారి సతీమణి శ్రమతి పుష్పా రాణి గారితో కలిసి మహిళా ఉపాధ్యాయులు ప్రమిలా,మరినా,వీరాంజలి,ప్రవీణా,కవిత,గార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.నరోత్తం మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గారు 1831 జనవరి 3 న మహారాష్ట్ర సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి 9 ఏళ్ళ వయస్సులో జ్యోతిరావు పూలే గారితో వివాహం చేసుకొని ఆయన ప్రోత్సాహంతో చదువుకుని ఉపాధ్యాయురాలుగా శిక్షణ పొంది 1848లో పూణేలో భర్తతో కలిసి బాలికలకు మొదటి పాఠశాల స్థాపించి మహిళలు చదువుకోవాలని ముందుకు వచ్చి మహిళలకు విద్యనేర్పిన మొదట మహిళా పంతులమ్మ అని ఆమె కుల వివక్ష,అంటరానితనం,బాల్య వివాహాలు,వితంతువుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత సావిత్రి బాయి పూలే గారని వారిని స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడలో నడుచుకో వాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రోటక్షన్ కౌన్సిల్ చేర్మెన్ నవోదయ సిద్దు,వై.తరుణ్, నాయుకులుయున్.గోపాల్,మలేశం,యున్.వెంకట్,చెంగల్ జైపాల్,టోగు జాదవ్,విఠల్,డి.బాబు,కుమార్,బాబు,బి.దిలీప్,పవన్ రాథోడ్, మేఘనాథ్,తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య ధాత్రి

## మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులలోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.
దయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్



తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..

**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

## స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.
ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.




## సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



**పాలకూర**

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



**క్యారట్లు**

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



**బ్రకోలిజి**

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.



**పచ్చి బటానీలు**

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**


## ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.
డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.
డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్**
**లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# "శాపనార్థాల"కు నీళ్లురావు...

# "బూతులకు" పొలాలు పారవు!

# "కేసీఆర్"ను తిడితే పుట్టగతులుండవు



- తిడుతుంటే వచ్చే తుప్పిళ్ల నీళ్లు కావు!
- శాపనార్థాలు కాదు సమాధానం చెప్పండి?
- ఎవరి "పదవి" ఎప్పుడు పోతుందో "గ్యారెంటీ లేదు"!
- నీళ్లిచ్చిండు..కరంటు తెచ్చిండు..కడుపు నింపిండు
- నీళ్లాపిండు..నిలువ చేసిండు..చెరువులు నింపిండు
- అనుమతుల కోసం ప్రయత్నస్తూనే... ప్రాజెక్టులు కట్టిండు

**తెలంగాణా దిశ మార్చిండు... దశ మార్చిండు**

- నీటి గోస తీర్చిండు.. తెలంగాణ నెంబర్ వన్ చేసిండు
- తిండికి గతి లేని తెలంగాణను అన్నపూర్ణను చేసిండు
- పంజాబ్ ను పక్కకు తోసిండు
- బెంగాల్ ను కిందికి తోసిండు

**పదేళ్లలో తెలంగాణ రైతును రాజును చేసిండు**

- శాపనార్థాలతో సమస్యలు పరిష్కారం కావు.







మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



## తెలంగాణా దేవుణ్ణి తిట్టి తప్పు చేస్తుండ్రు

హైదరాబాద్, నేటిధాత్రి:

మంత్రాలకు చింతకాయలు రాలవు. శాపనార్ధాలకు నీళ్లు రావు. తిట్టుకుంటే వచ్చే తుప్పిళ్లు నీళ్లు కావు. నీళ్లంటే మాటలు కాదు. మాటలు చెప్పినంత సులువుగా నీళ్లు రావు. మాటల మూటలు కట్టుకంటూ పోతే కాలం చాలదు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఎవరూ శాశ్వతంకాదు. ప్రాణాలే శాశ్వతం కానప్పుడు పదవులెంత? ప్రాపకాలెంత? వైభవాలెంత? ఇవి తెలిస్తే ఏ వ్యక్తి మరో వ్యక్తిని దూషించడు. చావులు కోరుకోరు. పాలకులా లేక ప్రత్యర్ధులను తిట్టుకుంటూ, శాపనార్థాలు పెట్టుకుంటూ, చావులు కోరుకునే వాళ్లా? ఇవెక్కడి దిక్కుమాలని రాకీయాలు. ప్రజలు ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారు. అది నాయకుల పుణ్యం కాదు. ప్రజల దయాదాక్షిణ్యం. ఏ వ్యక్తికైనా కొపం వుంటే ఒకసారి తిట్టొచ్చు. రెండుసార్లు తిట్టొచ్చు. కాని పదే పదే మాటకు ముందు ఒకసారి, మాటకు వెనకొకసారి, నోరు తెరిస్తే తిట్ల పర్వం తప్ప మరొక పని లేదా? ప్రజలు పని చేయమని పట్టం కట్టారా? లేక కేసిఆర్ ను తిట్టుకుంటూ కాలం గడపమని గెలిపించారా? రెండేళ్లుగా ఒకటే పనా? కేసిఆర్‌ను దూషించడం తప్ప మరో పని లేదా? ఇన్ని తిడుతున్నా, ఇన్ని రకాలుగా మాట్లాడుతున్నా ఎంతో హుందాగా కేసిఆర్ మౌనంగానే వుంటున్నారు. ప్రజలు చక్కటి అవకాశమిచ్చారు. మాకంటే బాగా పనిచేయండి. నేను ఒక దారి చూపాను. తెలంగాణ భవిష్యత్తు మీది అని ఎంతో హుందా కేసిఆర్ సూచించారు. అయినా సరే మేం మేం మారమన్నట్లు సాగుతు న్నారు. అటు బూతులు, ఇటు తిట్లతోనే పుణ్యం కాలం గడిపేస్తారా? ఎంత కాలం కేసిఆర్ మీద పడి ఏడుస్తారు? కేసిఆర్ చేసిన తప్పేంటి? కేసిఆర్ చేసిన అన్యాయమేమిటి? కేసిఆర్ ఒక యోగి. తెలంగాణ త్యాగి. తెలంగాణ మూర్తి. తెలంగాణ స్పూర్తి. తెలంగాణ ఆర్తి. తెలంగాణ దీప్తి. కేసిఆర్ గురించి ఎన్ని మాటలు చెప్పినా తక్కువే. ఎన్ని పదాలు రాసిన తక్కువే. అంత గొప్పది కేసిఆర్ చరిత్ర. ప్రజల గురించి ఆయన ఆలోచించినంతా మరే నాయకుడు ఆలోచించరు. తెలంగాణ కోసం కొట్లాడిండు. తెలంగాణ తెచ్చిండు. 60 ఏళ్లుగా సాధ్య పడని తెలంగాణ సాధన సుసాధ్యం చేసిండు. తెచ్చిన తెలంగాణను పదేళ్లలో కనకం చేసిండు. తెలంగాణను అన్ని రంగాల్లో పరుగులు తీయించిండు. ఎప్పటి నుంచో పరుగులు తీస్తున్న రాష్ట్రాలను దాటుకొని, పదేళ్లలో అన్ని రాష్ట్రాలను దాటేలా చేసింది. అభివృద్ధి అంటే ఇదీ అని చూపించిండు. విఫల రాష్ట్రం చేయాలని చూసి, కళ్లలో నిప్పులు పోసుకున్న వారి కనువిప్పు కలిగేలా చేసిండు. తెలంగాణ వైపు కన్నెత్తి చూస్తే కర్రు కాల్చి వాత పెట్టింతన పని చేసిండు. అలా భయం పెట్టి, తెలంగాణను కాపాడిండు. అదీ కేసిఆర్. తెలంగాణ ద్రోహులు కపట పన్నాగాలు పన్నుతుంటే, కాళ్లల్లో కట్టెలు పెడుతుంటే కూడా క్షమించిండు. తన కర్తవ్యమే ముఖ్యమని ముందుకు సాగిండు. తెలంగాణను బంగారు తునక చేసిండు. ఇదీ ఒక పాలకుడికి వుండాల్సిన లక్షణం. కాని ఇప్పుడు తెలంగాణలో ఏం జరుగుతోంది. అసలు కేసిఆర్ తెలంగాణ తేవడమే తప్పనుకుంటున్నారా? కేసిఆర్ తెలంగాణ కోసంకొట్లాడడమే పాపమనుకుంటున్నారా? అరవై ఏళ్లలో కాంగ్రెస్, తెలుగుదేశం చేసిన విధ్వంసం నుంచి తెలంగాణను కాపాడినందుకా? కాంగ్రెస్ పార్టీ ఎందుకు అసహనమో అర్ధం కావడం లేదు. అరవైఏళ్లు పాలించి, తెలంగాణను సర్వనాశనం చేసి, తెలంగాణ ప్రజలను అన్నమో రామ చంద్రా అని ఏడిపించిన కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో కేసిఆర్ తెలంగాణను నాశనం చేశాడడనడంలో ఔచిత్యమేమిటో కనిపించడం లేదు. 50 ఏళ్లు తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కళ్లు చూడలేక, నోరు మాట్లాడలేక, పదవుల్లో వుండి పనులు చేయలేక చేష్టలుడిగిన నాయకులు కూడా ఇప్పుడు కేసిఆర్‌ను తిడుతున్నారు. ఉమ్మడి రాష్ట్ర నాయకులను ఇంకా నెత్తి మీద పెట్టుకుంటున్నారు. వాళ్ల వల్లనే రాజకీయ జీవితాలు వచ్చాయని కృతజ్ఞతలు చూపిస్తున్నారు. ఓట్లేసేసి గెలిపించేది తెలంగాణ ప్రజలు. కాని ఊడిగం ఇంకా ఆంద్రా నాయకులకు చేద్దామనుకే నాయకులు వుండడం దౌర్భాగ్యం. కేసిఆర్ ఏం చేసిండు? ఏం చేసిండు? అని పదే పదే ప్రశ్నించే వారికి కళ్లు లేవా? చూడడం లేదా? కనిపించడం లేదా? ప్రగతి అంటే ఏమిటో చూడకుండానే రాజకీయాలు చేస్తున్నారా? పదేళ్ల కింద పచ్చ గడ్డికి కూడా దిక్కులేని భూముల్లో పచ్చని పైర్లు కనిపించడం లేదా? నీటి చుక్క జాడ లేని చోట పచ్చని పంటలు కనిపించడం లేదా? ఉమ్మడి రాష్ట్రంలోనే పాలమూరు పచ్చబడితే ప్రజలు వలసలెందుకు వెళ్లేవారు? పంటలు లేని భూముల్లో పలుగు రాళ్లెందుకు తేలేవి? తొండలు కూడా గుడ్లుపెట్టవని ఆంద్రా నాయకులు ఎందుకు ఎగతాళి చేసేవారు? ఇవన్నీ నాయకులు మర్చిపోయినా, జనం మర్చిపోరు. కుప్ప మీద కూర్చొని, తిండికి గతి లేదని ఏడ్చేవారు, గుప్పెడు మెతుకులు చూడని కాలం మర్చిపోతారు. అవకాశ వాద రాజకీయాలు చేస్తారు. కేసిఆర్ లాంటి నాయకుడు దేశంలోనే కాదు ప్రపంచంలోనే లేరు. ప్రపంచమంతా వెతికినా కనిపించరు. అంత గొప్ప పాలకుడు కేసిఆర్. అరవై ఏళ్లలో సాధ్యం కానిది ఐదేళ్లలో చూపించారు. తెలంగాణ తెచ్చి నీళ్లిచ్చిండు. అదే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ఎందుకివ్వలేదు? కాని తెలంగాణ తెచ్చిన ఆరు నెలల్లోనే నీళ్లిచ్చిండు. మిషన్ కాకతీయ తేవడానికి ముందే ప్రయోగం చేసిండు. గొలుసు కట్టు చెరువులు నింపడం మొదలు పెట్టిండు. చెరువులన్నీ నింపేందుకు తెలంగాణలో మిషన్ కాకతీయ తెచ్చిండు. 46వేల చెరువులకు పూర్వ వైభవం తెచ్చిండు. వాగులు వంకల ద్వారా చెరువులు నింపిండు. వాగుల్లో నీళ్లు పారించిండు. భూగర్భ జలాలు సమృద్ధి చేసిండు. వంకలు, ఒర్రెలు, కుంటలలో కూడా నీళ్లు పారించిండు. అదీ సంకల్పమంటే...అదీ పుట్టిన గడ్డ మీద మమకారమంటే...కరంటు కష్టాల నుంచి ఒక రాష్ట్రాన్ని మూడు నెలల్లో గట్టెక్కించిన నాయకుడు, దార్శనికుడు ప్రపంచంలో ఎవరూ లేరు. ఆరు నెలల్లో ఒట్టిపోయిన తెలంగాణను గంగాళం చేసిండు. అలాంటి పాలకుడు మరొకరు లేరు. తలాపున పారుతున్న గోదారికి తన కాళ్లు అడ్డం పెట్టి ఆపిండు. వాటిని నిలువ చేసిండు. చెరువులు నింపిండు. కాళేశ్వరం కట్టిండు. తెలంగాణ మొత్తం పారించిండు. అటు ఖమ్మందాకా, ఇటు కోదాడ దాక, చిట్ట చివరి పాలమూరు ఊరు దాకా కాళేశ్వరం నీళ్లు పారించాడు. ఎండి ఎండి డొక్కలీడ్చుకుపోయి వున్న తెలంగాణ కడుపు నింపిండు. తెలంగాణ రైతు కన్నీళ్లు తుడిచిండు. అరవై ఏళ్లు ఎండిన బీళ్లకు దాహం తీర్చిండు. తొండలు కూడా గుడ్లు పెట్టవని ఎగతాళి చేసిన నేలన పుట్లకొద్ది వడ్లు పండించిండు. తెలంగాణలో ఒక్క గుంట కూడా పంట లేకుండా వుండకుండా సాగ య్యేలా నీళ్లిచ్చిం డు. పంటతో పాటు పాడి పెంచాడు. పాడి పంటలతో తెలం గాణ తులతూగేలా చేసిండు. తెలంగాణ కన్నీళ్లు తుడిచేందుకు ఆగమేఘాలమీద ప్రాజెక్టులు కట్టిండు. కేంద్రం కొర్రీలు పెడుతున్నా, అనుమతులలో జాప్యం చేస్తున్నా లెక్క చేయలేదు. తన తెలంగాణ ప్రజలే తనకు ముఖ్యమని నీళ్లను మళ్లించిండు. అనుమతులు కోసం ఎదురుచూసుకుంటూ కూర్చోలేదు. అటు అనుమతులు కోసం ప్రయత్నాలు సాగిస్తూనే మరో వైపు ప్రాజెక్టులు పూర్తి చేసిన గొప్ప పాలకుడు కేసిఆర్. అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు పెట్టిన తెలంగాణను అన్న పూర్ణను చేశారు.



అన్న పూర్ణ అని పేరున్న ఆంద్రా ప్రాంతాన్ని వెనక్కి నెట్టేశాడు. దేశంలోనే నెంబర్ వన్ అని చెప్పుకున్న పంజాబ్‌ను పక్కకు నెట్టేశాడు. బెంగాల్‌ను కిందకు తోసేశాడు. సాగు రంగంలో తెలంగాణలో పదేళ్లలో పంటల విప్లవాన్ని సృష్టించారు. ఎడారిలా మారిన తెలంగాణను ఒయాసిస్సు చేసిండు. అన్ని రంగాలలో తెలంగాణ నెంబర్ వన్ చేసిండు. ఒకప్పుడు బియ్యమే లేని కాలం. అందులోనూ సన్న బియ్యం అంటే ఆంద్రా నుంచి రావాలని అనుకునే సందర్భం. ఇప్పుడు తెలంగాణ అంతా సన్నబియ్యమే. అందుకు కారణం కేసిఆర్. అలాంటి నెంబర్ వన్ రాష్ట్రాన్ని పాలిస్తూ, కేసిఆర్‌కు శాపనార్దాలు పెట్టడం సరైంది కాదు. నీళ్ల విషయంలో కేసిఆర్‌ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ తప్పుల మీద తప్పు చేస్తోంది. కేసిఆర్ మీద నిందలేస్తూ పొరపాట్ల మీద పొరపాట్లు చేస్తోంది. కేసిఆర్ ఆకాశమంత మహా మనిషీ.



ఆయనను కన్నెత్తి చూసే అర్హత లేని వాళ్లు కూడా కవ్విస్తున్నారు. అదే సమయంలో కలలో కేసిఆర్‌ను గుర్తుచేసుకుంటూ జడుసుకుంటున్నారు. పైకి మేక పోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారు. కేసిఆర్ ముందే కుప్పి గంతులేస్తున్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన యోధుడు. ప్రజలకు సంక్షేమం అందించిన వారే నిజమైన పాలకుడు. ఆ పాలకుడు ఒకే ఒక్కడు. కేసిఆర్. ఆ పేరే తెలంగాణకు సూపర్ పవర్.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999